01 page 2_01 page 2.qxd 04-04-2026 PM 11:00 Page 1

వైభవంగా శ్రీ సుశమేంద్రతీర్థుల.. ఆరాధన మహోత్సవం

మంత్రాలయం టౌన్ ఏప్రిల్ 4
ప్రభాతవార్త:

పవిత్ర పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పూర్వపు పీఠాధిపతులు శ్రీ సుశమేంద్రతీర్థుల ఆరాధన మహోత్సవం శనివారం శ్రీమఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి పూర్వపు పీఠాధిపతులు బృందావనానికి పంచామృతాభిషేకం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం టిటిడి అధికారి శ్రీ రామకృష్ణ, తిరుమల దేవస్థానం ముఖ్య అధికారి టిటిడి నుండి శ్రీవారి వస్త్రాన్ని తెచ్చి హెచ్.హెచ్. శ్రీ స్వామీజీకి సమర్పించారు. హెచ్.హెచ్. శ్రీ స్వామీజీ పవిత్ర వస్త్రాన్ని స్వీకరించి శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనానికి మరియు పూర్వపు పీఠాధిపతులు సుశమేంద్రతీర్థుల తీర్థుల బృందావనం వద్ద సమర్పించారు. అలాగే టీటీడీ నుంచి వచ్చిన శ్రీ రామకృష్ణ హెచ్.హెచ్. శ్రీ స్వామీజీకి వస్త్ర ప్రసాదాన్ని అందించారు, వారికి శేషవస్త్రము ఫల మంత్రాక్షతతో ఆశీర్వదించారు. అనంతరం శ్రీ సుశమింద్ర తీర్తుల రథోత్సవం కన్నుల పండుగ అశేష భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు ఫల మంత్రాక్షతలిచ్చి ఆశీర్వదించారు. అశేష భక్తులు నడుమ స్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం మేనేజర్ ఎస్ కే శ్రీనివాసచారి, వెంకట్ జోషి,, శ్రీపతి, ఐపీ నరసింహమూర్తి, వ్యాసరాజాచార్, అనంత స్వామి, తంబి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు | నంద్యాల
వార్త
5 ఏప్రిల్ 2026 ఆదివారం పేజీలు 4

పది విద్యార్థులకు.. శుభవార్త

: పబ్లిక్ పరీక్షల్లో ఏడు గ్రేస్ మార్కులు కలిపేందుకుప్రభుత్వ నిర్ణయం
: ఫిజికల్ సైన్స్ సబ్జెక్టు మాటేంటో?

పదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. గందరగోళం గా ఉన్న కొన్ని ప్రశ్నలకు మార్కులు కలిపేందుకు నిర్ణయం తీసుకుంది. మార్చి 16 నుంచి మొదలైన పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఏప్రిల్ రెండో తేదీ వరకు కొనసాగాయి. అయితే ఇందులో ఫిజికల్ సైన్స్, హిందీ, ఇంగ్లీష్ పరీక్షలను విద్యార్థులు సక్రమంగా రాయలేకపోయారు. ఈ సబ్జెక్టుల్లోని కొన్ని ప్రశ్నలు గందరగోళంగా ఇవ్వడమే ఇందుకు కారణం. అసంబద్ధమైన కొన్ని ప్రశ్నలను గుర్తించిన తల్లిదండ్రులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఆయా సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులు సైతం ఇదే నిర్ణయాన్ని వెల్లడించారు.

కర్నూలు ఏప్రిల్ 04 ప్రభాతవార్త ప్రతినిధి :

ఎట్టకేలకు ప్రభుత్వం దిగివచ్చి హిందీ సబ్జెక్టులో రెండు మార్కులు, ఇంగ్లీషులో ఐదు మార్కులు కలపడానికి సిద్ధమయింది. మొత్తం ఏడు గ్రేస్ మార్కులు ఇస్తామని ప్రకటించింది. అయితే తల్లిదండ్రులు మాత్రం ఈ రెండు సబ్జెక్టుల కంటే ఫిజిక్స్ సబ్జెక్టే అత్యంత గందరగోళంగా, అసంబద్ధమైన ప్రశ్నలతో గందరగోళానికి గురిచేసిందని విద్యార్థులు పేర్కొంటున్నారు. హిందీ ప్రశ్నాపత్రం అంత కఠిన తరంగా ఏమీ లేదని ఆ సబ్జెక్టుకు బదులుగా ఫిజికల్ సైన్స్ సబ్జెక్టుకు గ్రేస్ మార్కులు ఇవ్వాలని కోరుతున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పింది ఒకటైతే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మరొకటిగా ఉందని ఆవేదన చెందుతున్నారు. వీలైతే ఫిజికల్ సైన్స్ సబ్జెక్టుకు కూడా గ్రేస్ మార్కులు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరుతున్నారు. డీఈఓ లకు వ్యాల్యూషన్ సూచనలు ఆంధ్రప్రదేశ్ పదో తరగతి విద్యార్థులకు ఏపీ ఎస్ఎస్సీ బోర్డు గుడ్ న్యూస్ చెప్పింది. పరీక్షల్లో సందిగ్ధ సమాధానాలపై అడిషనల్ మార్కులు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. పరీక్షలు రాసిన విద్యార్థులకు తుది ఫలితాల్లో 7 మార్కులు కలపాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రిన్సిపల్ వాల్యుయేషన్ సూచనలను డీఈవోలకు ఎస్ఎస్సీ బోర్డు అధికారులు పంపించారు. ఎస్ఎస్సీ బోర్డు ఆదేశాల మేరకు హిందీకి 2 మార్కులు, ఇంగ్లీష్‌కు 5 మార్కులను వాల్యూయేషన్ చేసే ఉపాధ్యాయులు కలపనున్నారు. మొత్తం 3 ప్రశ్నల్లో అస్పష్టత కారణంగా ఆయా ప్రశ్నలకు సమాధానాలు రాసిన విద్యార్థులకు ఈ మార్కులు ఇవ్వనున్నారు. ప్రశ్నాపత్రంలో కొన్ని ప్రశ్నల్లో పొరపాట్లు/ అస్పష్టత ఉన్నట్లు బోర్డు అధికారుల దృష్టికి వెళ్లింది. దీంతో విద్యార్థులకు నష్టం జరగకుండా గ్రేస్ మార్కులు ఇవ్వాలని ఎస్ఎస్సీ బోర్డు నిర్ణయం తీసుకుంది.

రాయలసీమలో.. హార్టికల్చర్ హబ్‌పర్వాటు..!

రాయలసీమ జిల్లాలో.. హార్టికల్చర్ హబ్ అబివృద్ధి కోసం సుమారు రూ 40 వేల కోట్లరు ఖర్చు చేయన్నుట్లు ఇది ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలో శంఖలాబద్ధమైన అబివృద్ధికి దారితీసే ఎకనామిక్ చైన్ రియాక్షన్‌గా మారు తుందని జిల్లా ఇంచార్జి మంత్రి పయ్యావలు కేశవ అన్నారు. శనివారము నంద్యాల కలెక్టరేట్‌లో జిల్లా ఇంచార్జి మంత్రి అద్యక్షతన బర్జెట్‌రీన్ 2026,27 కార్యక్రమము జరిగింది. ఈకార్యక్రమంలో న్యాయ శాఖ మంత్రి యన్‌యండివ ఫరూక్ కలెక్టరు రాజాకుమారి నందికోట్కూరు యంయల్‌ఏ గిత్తజయసూర్య, దర్మవరము సుబ్బారెడ్డి వివిద శాఖల అదికారులు పాల్గొన్నారు. ఈసందర్బముగా మంత్రి మాట్లాడుతూ

- **బర్జెట్ ప్రజల్లో అవగాహణ పెంపే లక్ష్యం**
- **టెక్నాజలీ బర్జెట్ ప్రక్రియసరళీకరణ**
- **రాష్ట్ర ఆర్థిక పరిస్థితిమెరుగుదలకు కృషి**
- **ఆదాయ వనరుల పెంపుపై ప్రభుత్వం దృష్టి**

నంద్యాల,ఏప్రిల్ 4,ప్రభాతవార్తప్రతినిధి

రాయలసీమలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు ప్రణాళిక రూపొందిం చామని దానిక సుమారు రూ 40వేల కోట్లను ఖర్చు చేయనున్నామని చెప్పారు. ఇది ప్రాంతీయ అర్థిక వ్యవస్థలో శృంఖలా బద్దమైన అబివృద్దికి దారి తీసే ఎకనామిక్ చైన్ రియాక్షన్‌గా మారుతుందని అయన చెప్పారు.

•వివరాలు 2లో

సమాధిపై.. యేసు జయం..!

2లో

- క్రైస్తవ విశ్వాసమునకు పునాది'పునరుత్థానము'
- నేడు ఈస్టర్



కోసిగి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :

"ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులందరికి ఆదివారం పునరుత్థానం(ఈస్టర్) పండుగ...పునరుత్థానం అనగా తిరిగి లేచుట...మానవుల పాపాల కోసం సిలువపై మరణించిన యేసుక్రీస్తు సమాధిపై జయం పొంది మరణంపై విజయం సాధించిన రోజే ఈస్టర్. అందుకే ప్రతి క్రైస్తవుడికి చావంటే భయం లేదు. క్రైస్తవుల విశ్వాసానికి పునాది ఈ పునరుత్థానము. ఇది క్రీస్తు నందు పూర్తి విశ్వాసం. ప్రపంచంలో మూడు రకాల సమాధులు ఉన్నాయని క్రైస్తవుల నమ్మకం. ఇందులో ఒకటి శవసమాది, రెండు జీవసమాధి, మూడు ఖాళీసమాధి. మరణించిన వారిని పాతిపెట్టడం శవసమాధి...ప్రాణంతో సమాధిలోకి వెళ్లే వారిది జీవసమాధి...ఇక మూడవ సమాధి ప్రపంచంలో ఎక్కడ లేదు. అది కేవలం యేసుక్రీస్తుదేనని ప్రపంచ క్రైస్తవుల ప్రగాఢ నమ్మకం, విశ్వాసం. అందుకే యేసుక్రీస్తు స్వయాన తానే ఇలా చెపుతున్నాడు.. "నేనే పునరుత్థానను, జీవమునై ఉన్నాను, నాయందు విశ్వాసం ఉంచువారు మరెన్నటికి చనిపోరు' అన్నది ఈ పునరుత్థానంలో ఉన్న సూక్ష్మ సందేశం".

రాజముద్ర పట్టాదారు పాసుపుస్తకాలతో..

రైతన్నలకు భరోసా

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్టు ద్వారా రీసర్వే పూరైయిన గ్రామాల్లో నూతన పాసు పుస్తకాల కోసం ప్రభత్వం చర్యలు చేపట్టిందని ఎమ్మేల్యే గిత్త జయసూర్య అన్నారు. జూపాడుబంగ్లా మండలంలోని తాటిపాడు గ్రామంలో పట్టాదారు పాసు పుస్తకాలను ఎమ్మేల్యే శనివారం పంఫిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో పల్లిసీటి పిచ్చితో పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫోటో వేశారన్నారు. ప్రభుత్వం రాజముద్రతో వున్న పట్టాదారు పాసుపుస్తకాలను కూటమి ప్రభుత్వం పంఫిణీ చేస్తుందన్నారు. తప్పులు సరిదిద్ది భూవివాదాలు లేకుండా చేయడమే తమ ప్రభుత్వ కర్తవ్యం అని అన్నారు. పట్టాదారు పాసుపుస్తకాల కోసం ఒకపుడు రైతులు అధికారులు చుట్టూ తిరిగేవారని, పాసుపుస్తకం వస్తే రైతులకు అదోవరమన్నారు. ప్రజాప్రతినిదులు సైతం ప్రభుత్వం వద్ద సంప్రదింపులు జరిపి పాసు అందేలా గట్టి ప్రయత్నాలు చేసేవారన్నారు. అలాంటిది ఇపుడు అధికారులే పట్టాదారు పాసుపుస్తకాలు కావాలని రైతులు చుట్టూ తిరగడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పారదర్శక పాలనకు ఇది కూటమి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్, డిప్యూటీ తహశీల్దార్ నాగన్న, మండల టిడిపి కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, సొసైటీ చైర్మెన్ పిక్కిలి శ్రీనివాసులు, కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మెన్ పరమేశ్వరెడ్డి, తాటిపాడు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు గౌడు ,మహ్మద్‌ఉశేన్, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

నంద్యాల ఏప్రిల్ 4 ప్రభాతవార్త ప్రతినిది

విజయవాడ సమీపంలోని పిన్నమనేని సిద్ధార్థ కాలేజ్ దగ్గర, ఫ్లై ఓవర్ వద్ద బైక్ పై వెళ్తున్న వృద్ధ దంపతులను ఢీకొన్న లారీ.... అదే సమయంలో ఆ దారిలో వెళ్తున్న క్రమంలో.. ఆ సంఘటన చూసి తక్షణమే స్పందించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గారు.. వెనువెంటనే తన కాన్వాయ్ ఆపి, ప్రమాద బాధితులను దగ్గరుండి అంబులెన్స్ లో హాస్పిటల్ కు పంపిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గారు.. అనంతరం విజయవాడ ప్రభుత్వాసుపత్రి సిబ్బందితో మాట్లాడి బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని మంత్రి గారు ఆదేశించారు.

ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణానికి తొలి అడుగు

: కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి
డోన్ ఏప్రిల్ 4 ప్రభాతవార్త :

అమరావతి మా ఆత్మ గౌరవం అని మా తరాల కళాని దేశం మొత్తం గా ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చి చట్టబద్ధత కల్పించడం ఆంధ్రుల ఐక్యతకు ప్రతిక అభివృద్ధి వేగం ఇప్పుడు రెట్టింపు అవుతుందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు శనివారం పట్టణంలోని 30 వ వార్డులలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు సందర్భంగా ప్రజలలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దశాబ్దాల ఆశయమైన సొంత రాజధాని కళ్ళకు శాసనసభ ముద్ర పడిందని హర్షం వ్యక్తం చేశారు రాజకీయ

రంగు పార్టీ వేదాల పక్కనపెట్టి దేశవ్యాప్తంగా లభించిన మద్దతు అమరావతి అంతర్జాతీయ ప్రాధాన్యాన్ని మరోసారి రుజువు చేసిందని అదేవిధంగా డోన్ నియోజకవర్గం లో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు ప్రతి గ్రామంలో అభివృద్ధి చేపట్టడంలో ముందుకు సాగాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు అమరావతిని రాజధానిగా చట్టబద్ధత కల్పించినందుకు మహిళలతో కేక్ కట్ చేసి సంబరాలు చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ శేషు పనిగౌడ్ జనసేన నాయకులు అలామోహన్ రెడ్డి ఓబులాపురం శేష్ రెడ్డి చంద్రపల్లి లక్ష్మీ నారాయణ యాదవ్ అలియాబాద్ పరమేష్ అర్జున్ రెడ్డి సింగల్ విండో ప్రెసిడెంట్ శ్రీరాములు గుండాల జయరాముడు లారీ భాష టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

దేశాన్ని, రాష్ట్రాన్ని.. సర్వ నాశనం చేస్తున్న సీఎం, పీఎం

: అమరావతి రాజధానితో పాటు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలి
: రాయలసీమ ప్రాంతాన్ని విస్మరించిన ప్రభుత్వం
: కర్నూలుకి ఇస్తాం అన్న హై కోర్టు బెంచ్ ఏమైంది..?

2లో

కర్నూలు ఆర్బన్ ఏప్రిల్ 4 ప్రభాతవార్త :

రాష్ట్రానికి అమరావతి రాజధానితో పాటు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ అమలు చేయాలని జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ డివి సాంబశివుడు కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు బి క్రాంతి నాయుడు సమక్షంలో సాంబశివుడు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రము లో సుమారుగా 11 లక్షల కోట్ల అప్పు అయింది. మన దేశం లో 150 లక్షల కోట్ల అప్పు అయింది 50 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ పాలన చేస్తే కేవలం 50 లక్షల కోట్లు అప్పుచ్చేసింది. ఇప్పుడు బిజెపి ప్రభుత్వం 150 లక్షల కోట్ల అప్పు చేసింది. మా కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రాజెక్టులు కట్టాము, రైల్వే జోన్లు ఇచ్చాము, ఎయిర్పోర్టులు నిర్మించాము, యల్ ఐ సి ఆఫీస్ లను నిర్మించాము, హాస్పిటల్ లు నిర్మించాము ప్రతి ఒక్క విషయంలో కాంగ్రెస్ పార్టీ ముందు ఉంది ఇప్పుడు ఉన్న పార్టీలు ఏమి చేయలేదు. 12 సంవత్సరాలు బిజెపి ప్రభుత్వం వచ్చింది ఏమి చేసింది నరేంద్ర మోదీ 2014 లో గెలిచాడు కానీ నోట్ల రద్దు అని చెప్పాడు. మన దేశము ఆర్థికంగా క్రుంగ దీశాడు. రెండు వేల నోట్లు రద్దుతో పేద ప్రజలే ఉన్నారు. కానీ ఏ నాయకుడు కానీ ఏ అధికారులు కానీ బ్యాంక్ ల దగ్గర నిలబడలేదు. బ్యాంక్ ల చుట్టు తిరిగి తిరిగి పేద ప్రజలు అలసి పోయారు. జియష్టి లు తెచ్చారు. ప్రజల రక్తం పీల్చారు. జియష్టి పేరుతో మళ్ళీ జియష్టి తగ్గించాము. అని సంబరాలు చేశారు.

భూగర్భ జలాల పెంపుదలకు 100రోజుల ప్రత్యేక డ్రైవ్

: శాస్త్రీయ మ్యాపింగ్ తో నీటి వనరులగుర్తింపు
: జిల్లా నుంచి గ్రామ స్థాయికి.. కమిటిల ఏర్పాటు

నంద్యాల, ఏప్రిల్ 4,ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా భూగర్భ జలాల స్థాయిని పెంపొందించేందుకు క్షేత్రస్థాయి పరిశీలన శాస్త్రీయ మ్యాపింగ్ ,వర్షపు నీటి నిల్వ కృత్రిమ రాచార్జీ చర్యలు మరియు ప్రజల బాగస్వామ్యంతో కూడిన సమగ్ర ప్రణాళికలను అమలు చేయడము అత్యవసరమని జిల్లా కలెక్టరుచ రాజకుమారి అన్నారు. శనివరాము కలెక్టరు చాంబరులో భూగర్భజలాల పెంపొంవుదలపై సంబందిత శాఖల అదికారులతో సమవేషమునిర్వహించారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాఓ జలదార కార్యక్రమం మరియు నీటి భద్రత సాగునీటి సంఘాల బాద్యత అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఏప్రిల్ 6నుండి జూలై 14వరకు 100రోజుల ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని అమలు చేయాలని సంబందిత అదికారులను కలెక్టరు అదేశించారు. హైడ్రోజియోలాజికల్ మ్యాపింగ్ ద్వారా భూగర్భజలాశాల స్థితిని అంచనా వేసి సర్వేనెంబర్ల వారిగా నీటి వనరులు వాగులు వంకలను ఖచ్చితంగా గుర్తించాలన్నారు. పనుల పురోగతిని ప్రతి రోజు ప్రతి వారం ఫోటోలతో సహా నివేదించాలన్నారు. జిల్లా మండల గ్రామాస్థాయిలలో కమిటీలను ఏర్పాటుచేసి

ఉత్తర్వులు జారీ చేయాలిన వాటర్ రిసోర్సెస్ అదికారులను అదేశించారు. జిల్లాఓ మొత్తం261 సాగు నీటి సంఘాలు న్నాయని వాటి ద్వారా నీటి వినయోగము నిర్వహణలో ప్రజల బాగస్వామ్యాన్ని పెంచాలని తెలిపారు. నియోజకవర్గాల వారీగా ప్రత్యేక ప్రణాలిక రూపొందించాలిన కలెక్టరు సూచించారు. వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటి సంరక్షన ,పశువులకు నీరు మరియు పచ్చగడ్డి లభ్యత నీటి కుంటలు అబివృద్దివంటి అంశాలపై కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టరు అదేశించారు. ఏప్రిల్ 6వ తేది నుండి 20తేది మద్య పనులకు సంబందించిన అన్ని అనుమతులను పూర్తి చేసి అనంతరము ఏప్రిల్ 21నుండి జూలై 9వవరకు చేపట్టిన పనులన్ని పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. నిదుల వినయోగములో పారదర్శకత పాటిస్తూ జల్‌శక్తిఅబియాన్ ఉపాదిహామీ పథకము వంటి పథకాల నిదులను సమర్దవంతముగా వినయోగించుకోవాలని చెప్పారు. అన్ని శాఖలసమిష్టి కృషితోభూగర్భజలాల పెంపుదల సాద్యమవుతుందని దీని ద్వారా రైతులకు గ్రామీణ ప్రాంతాలకు దీర్గకాలిక ప్రయోజనాలు కలుగుతాయని కలెక్టరు వివరించారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన నరవ దంపతులు ..!

పెద్దకడబూరు ఏప్రిల్ 4
ప్రభాతవార్త :

మండల కేంద్రమైన పెద్ద కడుబూరు గ్రామానికి చెందిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, ఆయన సతీమణి టిడిపి జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖలు శనివారం కర్నూలు నందు కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ ఏ సిరి ని కలిశారు ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతు పెద్దకడబూరు మండలంలో ఆయా గ్రామాల నందు దీర్ఘకాలికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ తో చర్చించడం జరిగిందని అనంతరం ప్రజా సమస్యలపై కలెక్టర్ వినతి పత్రం అందించామన్నారు తాము తెలిపిన సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించిందన్నారు ఎప్పుడు సమస్యలు అప్పుడు పరిష్కరించేలా మండ స్థాయి అధికారులకు ఆదేశాల ఇవ్వాలని కలెక్టర్ ను కోరామన్నారు ఎక్కడ ఏ గ్రామంలో అధికారులు సమస్యలు పరిష్కరించకపోతే తన దృష్టి తీసుకురావాలని కలెక్టర్ కోరారు అన్నారు

వీధి కుక్కల బెడద నివారణకు చర్యలు వేగవంతం

- నగరపాలక కమిషనర్ పి విశ్వనాథ్

కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్తః

నగరంలోని వీధి కుక్కల నివారణకు చర్యలు వేగవంతం చేయాలని తాత్కాలిక డాగ్‌షెల్టర్ పనులు త్వరగా పూర్తిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర పి విశ్వనాథ్ అధికారులను అదేశించారు. శనివారం ఆయన గార్లేయపురం డంప్‌యార్డును సందర్శించారు. బయోమైనింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని, స్వచ్ఛసర్వేక్షన్ మార్గదర్శకాల అమలు పక్కాగా అమలుచేయాలని అదేశించారు. డీఈఈ పవన్‌కళ్యాణ్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యువరాజు, స్వరాష్ట్ర ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ చైర్మన్‌ను పదవి నుంచి తొలగించాలి..!

– పవిత్ర పుణ్యక్షేత్రాన్ని భ్రష్టు పట్టిస్తున్న టీటీడీ చైర్మన్ – మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్

ఆదోనిటౌన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త ; పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో చైర్మన్‌గా కొనసాగుతున్న బి.ఆర్.నాయుడిని వెంటనే టీటీడీ చైర్మన్ పదవి నుంచి తొలగించాలని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ డిమాండ్ చేశరు. శనివారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు.... పట్టణంలోని తిరుమలనగర్‌లో ఉన్న వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్‌గా కొనసాగుతున్న బీఆర్ నాయుడు యావత్ భారతదేశంలో ఉన్న హిందువుల మనోభావాలు దెబ్బ తీసేలా రాసలీలలు సాగిస్తున్నాడన్నారు. ఇటువంటి కామాంధువులు పవిత్ర పుణ్యక్షేత్రమైన టీటీడీ చైర్మన్‌గా కొనసాగే అర్హత లేదన్నారు. కూటమి ప్రభుత్వం నిద్ర వ్యవస్థలో ఉందా అని సీఎం చంద్రబాబునాయుడిని ప్రశ్నించారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబునాయుడికి చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు. టీటీడీ చైర్మన్‌ను తొలగించకపోగా ఆయనను వెంటేసుకుని ఒంటిమిట్ట రామాలయ దేవాలయంలో తిరుగుతూ ఉంటే ప్రజలందరూ కూడా ఈ కూటమి ప్రభుత్వం అరాచకాలకు నిలయంగా మారిందని ప్రశ్నిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని రకాలుగా కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. తక్షణమే టీటీడీ చైర్మన్ పదవి నుంచి బీఆర్ నాయుడిని తొలగించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, ఆదోని పట్టణాధ్యక్షులు బి.దేవా, రామలింగేశ్వరయాదవ్, ఇర్ఫాన్‌బాషా, చిన్న వీరప్ప, కుప్పయ్య, చలపతి, గంగాధర్, ఉచ్చీరప్ప, రఘునాథ్‌రెడ్డి,

కోటిరెడ్డి, మల్లెల తాయన్న, మణిప్రసాద్, రామయ్య, అశోక్, గంగాధర్, రామకృష్ణ, ఉప్పరి నాగరాజు, ఉప్పరి నారాయణ, ఎల్లప్ప, ప్రసాద్, వీరేష్, నరసింహులు, పరిగల నారాయణ, ఆనంద్, గోవింద్, షేక్షావలి, వెంకట్, రమేష్, సునర్‌ఖాదర్, ఏసోబు, సాంబ, పూర్ణ ఈరన్న, శ్రీలక్ష్మీ, జులేఖ, కదుపూరయ్య, బ్యాంకు మల్లి, మల్లికార్జున, ఆర్.వి.బాబు, వి.కె.వెంకటేశులు, జైపాల్, అంజి, నరేష్ ఆచారి, వీరాంజి, ఖురేషి, రహీం, కరీం, బాబా, వెంకోబా, రంగస్వామి, సూరి, నరసింహులు, నాగ, షేక్షావలి, భవానీ ప్రసాద్, ఉలిగప్ప, కడతట్ల ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

ఆవోపా ఆధ్వర్యంలో రెండవ చలివేంద్రం

ఆళ్లగడ్డ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: ఆళ్లగడ్డ పాత బస్టాండ్ హనీఫ్రని మెడికల్ షాపు ప్రాంగణం నందు శనివారం ఆవోపా ఆధ్వర్యంలో రెండవ వాటర్ కూలర్ (చలివేంద్రం) ప్రారంభించారు. ఈకూలర్‌ను దివంగత గాదంశెట్టి నారాయణ సతీమణి జయమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు రామయ్య కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేశారు. ఆవోపా సభ్యులు గాదంశెట్టి గణేష్ ముఖ్య అతిథిగా హాజరయి చలివేంద్రాన్ని ప్రారంభించారు. అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, సెక్రెటరీ గోవిందరాజులు, చీఫ్ ఎడిటర్ రాంప్రసాద్ సభ్యులు పాల్గొన్నారు.

సాఫీగా సాగిన పంచాయితీ మార్కెట్ వేలం పాటలు

రుద్రవరం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: రుద్రవరం మేజర్ పంచాయితీ మారె ్కట్ వేలం పాటలు శనివారం సాఫీగా జరిగాయి. నంద్యాల పంచాయితీ డివిజనల్ అధికారి రాంబాబు, డిప్యూటి ఎంపీడివో ప్రసాద్‌రెడ్డి, ప్రత్యేక అధికారి డా.మనోరంజన్ ప్రతాప్, ఇంచార్జీ ఈవో వడ్డె రామకృష్ణ, కార్యదర్శి సునీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. వారపు సంతమార్కెట్‌కు సంబంధించి అన్నల దాసు చంటి రూ.9,21,000లకు, దినసరి మార్కెట్ బైరి బ్రహ్మం రూ.4,21,000లకు, కబేలా మారె ్కట్ ముద్దాస్ క ర్రెన్న రూ.10 వేలకు వేలం పాటలు పాడి దక్కించుకున్నారు. మొత్తం పంచాయితీకి రూ.13,52,000లు ఆదాయం వచ్చిందన్నారు. వేలం పాటల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ జయప్ప పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ భూపాల్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయితీలకు ప్రత్యేక అధికారులు

మహానంది, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: ఏప్రిల్ 2తో సర్పంచ్‌ల పదవికాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమిస్తు ఉత్తర్వులు జారీచేసింది. నంద్యాల జిల్లా మహానంది మండలంలో ప్రత్యేక అధికారులు అయా పంచాయితీలకు బాధ్యతలు చేపట్టారు.గోపవరం, మహానంది గ్రామాలకు తహశీల్దార్ రమాదేవి, అల్లినగరం, తిమ్మాపురంకు ఎంపిడివో మహమ్మద్ దౌలా, బుక్కాపురం, అబ్బీపురం గ్రామాలకు డిప్యూటి ఎంపీడివో సంజీవకుమార్, బొల్లవరం, మసీదుపురం గ్రామాలకు అగ్రికల్చర్ అధికారి నాగేశ్వర్‌రెడ్డి, నందిపల్లె, సీతారామపురంకు ఏఈ పవన్‌కుమార్, గాజులపల్లి, తమడపల్లెకు డిప్యూటి ఎంపీడివో భార్గవిలతలను నియమించారు.

ముగిసిన 8వ ఇంటర్ ఐఐఐటి స్పోర్ట్స్ మీట్-2026

కర్నూలు విద్య, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: కర్నూలులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ అఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ (ఐఐఐటిడిఎం) ఆధ్వర్యంలో జరిగిన 8వ ఇంటర్ ఐఐఐటి స్పోర్ట్స్ మీట్-2026 (ఇండోర్ స్పోర్ట్స్) మూడురోజుల పటు ఉత్సాహభరితమైన పోటీ మరియు స్నేహభావంతో సాగి ఏప్రిల్ 4న విజయవంతంగా ముగిసింది, ఏప్రిల్ 2 నుంచి 4 వరకు జరిగిన ఈకార్యక్రమంలో భారతదేశవ్యాప్తంగా ఉన్న 15 ఐఐఐటిల నుండి 357 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇది ఇండోర్ క్రీడల్లో ప్రతిభ చాటుతూ సంస్థల మధ్య ఐక్యతను పెంపొందించింది, ఉత్సాహభరితమైన భాగస్వామ్యం, పోటీతత్వ నైపుణ్యం ఈక్రీడా సమావేశంలో కళాశాలల వారు చురుగ్గా పాల్గొన్నారు. మూడురోజుల పాటు జరిగిన ఈటోర్నమెంట్‌లో పాల్గొన్నవారు అద్భుతమైన క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, పోటీతత్వాన్ని ప్రదర్శించి టోర్నమెంట్‌ను అత్యంత ఆసక్తికరంగా, విజయవంతంగా ముగించారు. అంతర్ ఐఐఐటి క్రీడాసమావేశాన్ని సజావుగా విజయవంతంగా నిర్వహించినందుకు ఐఐఐటిడిఎం కర్నూలు నిర్వాహక బృందం, అధ్యాపకులు, వాలంటీర్ల కృషిని వారు అభినందించారు. అంతర్ ఐఐఐటి క్రీడా సమావేశ నిర్వహక కమిటీ సభ్యులందరి అంకితభావంతో కూడిన సమన్వయం, సమిష్టి కృషివల్ల ఈకార్యక్రమం విజయవంతం అయింది. వారి నిబద్ధత, జట్టు కృషి ఈకార్యక్రమం సజావుగా జరిగేలా చూశాయి. డా.అనిర్బన్ మంజుదార్ అసిసె ్టంట్ ప్రొఫెసర్ తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ దొంగతనాల గ్యాంగ్ అరెస్ట్

బనగానపల్లె, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలో మొబైల్ దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల మేరకు మొబైల్ దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులు బనగానపల్లె నుంచి డోన్ వైపు జలదుర్గం మార్గంలో వెళ్తున్నారని సమాచారం అందింది. సమాచారం తెలిసిన వెంటనే ఎస్సైలు దుగ్గిరెడ్డి, కల్పన పోలీసు సిబ్బందితో కలిసి యాగంటిపల్లె రోడ్డులోని కృషి విజ్ఞాన కేంద్రం సమీపంలోని సాయిబాబా ఆలయం వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. శనివారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో అతివేగంగా వస్తున్న మారుతి సుజుకి ఎక్స్‌ఎల్6 వాహనాన్ని పోలీసులు ఆపేందుకు ప్రయత్నించారు. అయితే వాహనం వెనక్కి తిప్పి తప్పించుకోవడానికి ప్రయత్నించడంతో, పోలీసులు వెంబడించి వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. వాహనాన్ని తనిఖీ చేయగా, అందులో నలుగురు వ్యక్తులు ఉన్నట్లు గుర్తించారు. వారిలో రమేష్, లక్ష్మయ్య, నిఖిల్ మేజర్లు కాగా, చరణ్ (17) అనే మైనర్ కూడా ఉన్నాడు. వీరిని అదుపులోకి తీసుకుని విచారించగా, వారి వద్ద నుండి దొంగిలించిన 30 సెల్‌ఫోన్లు, సారాయి మరియు వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన సెల్‌ఫోన్ల విలువ సుమారు రూ.6.5 లక్షలకుపైగా ఉంటుందని సీఐ తెలిపారు. పోలీసుల విచారణలో, ఈ నలుగురిని హైదరాబాద్‌కు చెందిన యశ్వంత్ అలియాస్ గుండి యేసు అనే వ్యక్తి నియమించి, వారికి వాహనం ఇచ్చి నెలకు రూ.20,000 నుండి రూ.25,000 వరకు జీతం ఇస్తూ మొబైల్ దొంగతనాలు చేయిస్తున్నట్లు వెల్లడైంది. జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో దొంగతనాలు చేయాలని సూచించినట్లు తెలిసింది. గత నెల 22న హైదరాబాద్ నుంచి బయలుదేరి విజయవాడ, తిరుపతి, చెన్నై, బెంగళూరు వంటి నగరాల్లో మొబైల్ దొంగతనాలకు పాల్పడింది. మార్చి 31న బనగానపల్లెలో రెండు సెల్‌ఫోన్లు దొంగతనం చేసినట్లు పోలీసులు తెలిపారు. తిరుగు ప్రయాణంలో మళ్లీ బనగానపల్లె మీదుగా వెళ్తుండగా పోలీసులు వీరిని అరెస్టు చేశారు. అరెస్టు చేసిన నలుగురిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.వాహనాన్ని కూడా సీజ్‌చేశారు.ఈ కేసును విజయవంతంగా ఛేదించిన ఎస్సైలు దుగ్గిరెడ్డి, కల్పన మరియు పోలీసు సిబ్బందిని సీఐ అభినందించారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి

మహానంది, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: వివిధ ప్రాంతాల నుండి మహానంది క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఈవో శ్రీనివాసరెడ్డి సిబ్బందికి సూచించారు. శనివారం ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. వేసవి కావడంతో భక్తులకు ఇబ్బందులు పడకుండా చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. ఉచిత దర్శనం, క్యూలైన్లలో భక్తులకు కాళ్ల కాలకుండా మ్యాట్‌లను వేయాలని అదేశించారు. సిబ్బంది భక్తుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని తెలిపారు. భక్తులకు ఉచిత దర్శనం ఎక్కువగా కల్పించాలన్నారు. ఈయన వెంట సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి, మనోజ్ తదితరులున్నారు.

బిఆర్ నాయుడును తొలగించి తిరుమల పవిత్రతను కాపాడండి



ఆళ్లగడ్డ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: బిఆర్ నాయుడును చైర్మన్ పదవి నుండి తక్షణమే తొలగించి తిరుమల తిరుపతి దేవస్థాన పవిత్రతను కాపాడాలని మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అదేశాల మేరకు శనివారం ఆళ్లగడ్డ పట్టణం గాయత్రి కాలనీలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడాలని పూజలు చేసి టెంకాయలు కొట్టి ప్లకార్డులతో నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పవిత్రమైన తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రానికి చైర్మన్‌గా ఉండి పరాయి మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించి తిరుమల దేవస్థానంను అపవిత్రం చేసిన బిఆర్ నాయుడును తక్షణమే చైర్మన్ పదవి నుండి తొలగించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ కోట్లూరు సుధాకర్‌రెడ్డి, కూలరు నరసింహారెడ్డి, యాదవాడ నరసింహారెడ్డి, స్మార్ట్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ అమరావతి వ్యతిరేకి



కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 4 ప్రభాతవార్త : జగన్ మోహన్ రెడ్డి అమరావతి వ్యతిరేకి అని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో, ఆంధ్రప్రదేశ్‌కు ఒకే రాజధాని లేకుండా చేసి మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని విభజించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ప్రజల ప్రయోజనాలపై జగన్‌కు చిత్తశుద్ధి లేదని కూడా విమర్శించారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అమరావతిని శాశ్వత రాజధానిగా అభివృద్ధి చేయడానికి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎలాంటి కుట్రలు చేసినా అమరావతిని దెబ్బతీయడం సాధ్యం కాదని సూరి మన్సూర్ అలీ ఖాన్ స్పష్టం చేశారు.

ఘనంగా సర్పంచ్‌లకు సన్మానం

బేతంచెర్ల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మండలంలోని 18 గ్రామ పంచాయితీలకు ప్రాతినిధ్యం వహించిన సర్పంచ్‌లకు శనివారం ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి, ఎంపీడివో ఫజుల్ రహిమాన్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడివో కార్యాలయం నుండు ఘనంగా సన్మానం జరిగింది. ఏప్రిల్ 2తో పదవికాలం ముగించడంతో వారిసేవలకు గుర్తుగా చిరుసత్కారం చేయడం జరుగుతుందని ఎంపీడివో ఫజుల్ రహిమాన్, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి అన్నారు. అనంతరం దుశ్శాలువలు పూలమాలలతో కార్యక్రమానికి హాజరయిన సర్పంచ్‌లను సత్కరించడం జరిగింది. మండలస్థాయి అధికారులు, పదవికాలం ముగిసిన సర్పంచ్‌లు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడుని తొలగించాలి

బనగానపల్లె, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బి.ఆర్. నాయుడు ను వెంటనే పదవి నుంచి తొలగించాలని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి డిమాండ్ చేశారు. బనగానపల్లె పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల అనంతరం ఆయన మీడియాతో ఆయన మాట్లాడుతూ, హిందువుల ఆరాధ్యదైవమైన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పవిత్రతను కాపాడేందుకు బి.ఆర్. నాయుడు ను వెంటనే తొలగించడం అవసరమన్నారు. ఈ అక్రమాల్లో టీడీపీ నాయకులు పాల్గొంటున్నారని, దేవాదాయ శాఖ మరియు మైనింగ్ శాఖలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు.అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, అవుకు పట్టణం మాజీ ఉప సర్పంచ్ దుగ్గిరెడ్డి రవీంద్ర రెడ్డి, బనగానపల్లె మండల కన్వీనర్ సన్నల జనార్దన్ రెడ్డి, అబ్దుల్ ఖైర్, సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, యాగంటి పల్లె బండి బ్రహ్మానంద రెడ్డి అబ్దుల్ ఫైజ్, అంబటి రవికుమార్ రెడ్డి, కునుకుంట్ల రామన్న, వాయునంద గౌడ్, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, లింగాల పెద్ద శివారెడ్డి గాలి హనుమంత రెడ్డి వంగల సురేష్ కుమార్ రెడ్డి కానాల నాగేశ్వరరెడ్డి తిమ్మాపురం సురేష్ రెడ్డి మెతిగల నారాయణ చెరువు పల్లె చిన్న పుల్లయ్య మొదుల్ల ప్రతాపరెడ్డి బెడదల సత్యం రెడ్డి యాగంటి పల్లె శంకర్ రెడ్డి గౌండా నాగరాజు, కుమ్మరి సురేష్, హుస్సేనాపురం గడ్డం అమీర్ భాష, తమ్మడపల్లె సుబ్బారెడ్డి, గోరంట్ల వెంకటరమణ వెంకటాపురం శ్రీనివాస్ రెడ్డి గోవింద్ బండికారి వెంకటయ్య రామకృష్ణాపురం నాగేంద్ర రామతీర్థం సురేష్ మిట్టపల్లి కాటసాని రామకృష్ణారెడ్డి చిన్న రాజుపాలెం డి పాపన్న చిన్న రాజుపాలెం తాండ ఈశ్వర నాయక్ చిన్నపరెడ్డి మీరాపురం మనోహర్ రెడ్డి మధు, ఖానిక్, పోలూరు కృష్ణ, వితలాపురం వీరారెడ్డి వెంకటసుబ్బయ్య, యాగంటి పల్లె శంకర్ రెడ్డి, నొస్సం సాంబశివ రెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కాటసాని అభిమానులు పాల్గొన్నారు.

ల్యాబ్ టెక్నీషియన్స్‌కు అవగాహన సమావేశం

కర్నూలు హాస్పిటల్,ఏప్రిల్ 4,ప్రభాతవార్త : ఓల్డ్ లెక్చరర్ గ్యాలరీలో మలేరియా ల్యాబ్ టెక్నీషియన్స్‌కు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కామేశ్వర ప్రసాద్ గారి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. పట్టణ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతిరోజూ 65 పరీక్షలు నిర్వహించాలని, ఎఫ్ఆర్ఎస్ టైం ప్రకారం విధులు నిర్వర్తించాలని ఆయన సూచించారు. హెచ్ఐవి సంబంధిత రికార్డులు సక్రమంగా నిర్వహించి, వచ్చిన ప్రతి ఒక్కరికి చికిత్స అందించాలని తెలిపారు. అలాగే పర్సనల్ ఐడెంటిఫికేషన్ డిజిట్స్ (పి ఐ డి) డిజిటల్ నంబర్లను నిర్వహిస్తూ, ఎల్‌ఫారం వివరాలను మూడు గంటలలోపు ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని చెప్పారు. టీబీ పరీక్షలు నిర్వహించి వాటి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. మలేరియా పరీక్షల్లో కనీసం 50 కలెక్షన్స్ పూర్తి చేయాలని, డెంగ్యూ లక్షణాలు ఉన్న వారికి తప్పనిసరిగా పరీక్షలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ సర్వేలియన్స్ ఆఫీసర్ డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎన్ఎంఎ డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, జిల్లా మలేరియా అధికారి నూకరాజు మరియు ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

బీజేపీ యువమోర్చా అధ్యక్షునిగా శివ కేశవ్

ప్యాపిలి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మండల బిజెపి యువ మోర్చా అధ్యక్షునిగా శివ కేశవ్ ను అధిష్టానం నియమించింది. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా పనిచేస్తామని తెలిపారు. మండల యువ మోర్చా అధ్యక్షులుగా అవకాశం కల్పించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి, నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు, యువమోర్చా జిల్లా అధ్యక్షులు శిలివేరి వెంకటేష్, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సొప్పాకుల విజయభాస్కర్, ప్యాపిలి మండల అధ్యక్షులు దామోదర్ నాయుడు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కేసి మద్దిలేటికి కృతజ్ఞతలు తెలిపారు. మండల యువ మోర్చా అధ్యక్షునిగా ఎన్నికైన శివ కేశవ్ కు బిజెపి నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు..

మాజీ సర్పంచ్ వార్డ్ మెంబర్లను సన్మానించిన గ్రామస్తులు

పెద్దకడబూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : మండల పరిధిలో చిన్న తుంబలం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బసమ్మ వార్డు మెంబర్లను గ్రామస్తులతో కలిసి టిడిపి నేతలు రమాకాంత్ రెడ్డి దివాకర్ రెడ్డి ,ఇంద్రసేనారెడ్డి, సిద్ధప్ప వీరేష్ గౌడ్ ,చాకలి నారాయణ తదితరులు శనివారం శాలువా పూలమాలలతో సన్మానించారు గత ఐదేళ్లగా సర్పంచ్ వార్డు మెంబర్లు గా ఉంటూ ప్రజలకు సేవ చేశారని ఆ గౌరవంతో మాజీ సర్పంచ్ వార్డ్‌మెంబర్లను సన్మానించామన్నారు.చంద్రశేఖర్ తిక్కయ్య కందనాతి మహేష్ నజీర్ శివ పాల్గొన్నారు.

సమాధిపై.. యేసు జయం..!

(మొదటి పేజీ తరువాయి) : శుక్రవారం రోజు సిలువపై మరణించిన యేసు దేహాన్ని తనకు ఇమ్మని అరిమతయి యేసేపు అనే వ్యక్తి ఆ దేశపు న్యాయమూర్తి పిలాతును అడుగుతాడు. ఆయన అనుమతితో యేసు దేహాన్ని సిలువనుండి క్రిందికి దించి సన్నపు నారాబట్టతో చుట్టి కొత్తగా చేసిన రాతి సమాధిలో ఉంచుతారు. ఇది గమనించిన రోమా సామ్రాజ్యపు అధికారులు రాతి సమాధికి అడ్డంగా ఒక పెద్ద బండరాయి ఉంచి దానికి బలమైన గొలుసులతో సీల్ వేస్తారు. అయితే మూడవ రోజు ఆదివారం తెల్లవారుతుండగా మగ్దలేనే మరియ, యోహన్న, యాకోబు తల్లి మరియ మరి కొంత మంది స్త్రీలు తాము సిద్ధపరచిన సుగంధ ద్రవ్యములను తీసుకొని యేసు దేహం ఉంచుబడిన సమాధి వద్దకు వెళ్లారు. అయితే అక్కడ సమాధి ముందర రాయి దొర్లింపబడి ఉండుట చూసి లోపలికి వెళ్లి చూడగా అక్కడ ప్రభువైన యేసుదేహం వారికి కనిపించలేదు. దీంతో ఆందోళన చెందుతూ అక్కడే నిలిచి ఉన్న సమయంలో ప్రకాశవంతమైన వస్త్రములు ధరించిన ఇద్దరు మనుషులు వారి వద్దకు రావడంతో ఆ స్త్రీలు భయపడి తమ ముఖాలను నేల మోపారు. వెంటనే ఆ ఇద్దరు మనుషులు "సజీవుడైన వానిని మీరెందుకు మృతులలో వెదుకుచున్నారు. ఆయన ఇక్కడ లేడు సమాధి నుండి లేచి ఉన్నాడు. మరణంపై విజయం సాధించాడు"" అని చెప్పారు. అంతేకాక ఆయన బ్రతికున్న సమయంలో పాపాలు చేసిన మనషుల చేతికి దేవుని కుమారుడు అప్పగింపబడి, సిలువ వేయబడి, మూడవ దినమున లేవవలసి ఉన్నదని మీతో చెప్పిన మాట జ్ఞాపకం చేసుకోమని ప్రకాశమైన ఆ ఇద్దరు వ్యక్తులు పలికారు. దీంతో ఆ స్త్రీలు అత్యానంద భరితులై తిరిగి వెళ్లి జరిగిన సంఘటనను యేసుక్రీస్తు శిష్యులైన 11మందికి చెప్పారు. అయితే ఆ మాటలు వారికి వెర్రితనంగా కనిపించాయి. కానీ యేసుకు అత్యంత ప్రియమైన శిష్యుడు పేతురు పరుగెత్తుకుంటూ వెళ్లి సమాధిలోకి తొంగి చూడగా అక్కడ బట్టలు మాత్రమే కనిపించాయి. ఈ సంగతులను తోటి శిష్యులకు చెప్పుతుండగా మరణం నుండి లేచిన యేసు వారి మధ్యలో నిలువబడి "మీకు సమాధానం కలుగును గాక"" అని వారితో పలికాడు. అందుకు వారు భయాభ్రాంతులై భూతం తమకు కనపడేనని తలంచారు. అందుకు ఆయన "మీరెందుకు కలవర పడుతున్నారు. మీ హృదయంలలో సందేహం పుట్టనేల నేనే యేసును అనుటకు నా చేతులను, పాదములను చూడండి"" అని చెప్పాడు. అయితే శిష్యులు సందేహంతో ఆశ్చర్యపడుతుండగా "నాకు ఉన్నట్టుగా మీరు చూస్తున్న ఎముకలు, మాంసం భూతాలకు ఉండవని" చెప్పుతూ తన చేతులను, పాదాలను వారికి చూపారు. అలాగే మీ వద్ద ఏమైనా ఆహారం ఉందా అని అడిగి వారు కాల్చి ఇచ్చిన చేప ముక్కలను తీసుకుని వారి ఎదుట భుజించాడు. లేఖనముల ప్రకారం క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలో నుండి లేస్తాడని, ప్రపంచంలో ఆయన పేరిట మారుమనసు, పాపక్షమాపణలు ప్రకటింపబడుతుందని వ్రాయబడిన దానికి మీరే సాక్షులు అని చెబుతూ చేతులెత్తి ఆశీర్వాదించాడు. వారిని బేతానియా వరకు తీసుకెళుతుండగా అక్కడి నుండి ప్రత్యేకింపబడి పరలోకంనకు ఆరోహణుడయ్యాడు. ఈ ఆనందంతోనే శిష్యులు యెరుషాలేముకు తిరిగి వెళ్లి పరలోకమునకు వెళ్లిన యేసును ధ్యానించారు. అదే విధంగానే నేడు ఆదివారం ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులందరు ఆనందంతో పరలోకానికి వెళ్లిన క్రీస్తును ధ్యానించడమే ఈస్టర్. ఈ సందర్భంగా ఎమ్మిగనూరులోని ఎంబి చర్చి క్రైస్తవులు ఆదివారం తెల్లవారు జామునే పురవీధుల గుండా ర్యాలీగా బయలుదేరి సమాది నుండి తిరిగి లేచిన యేసుక్రీస్తును గురించి ప్రచారం చేస్తూ, గాన, భజనలు చేస్తారు.

దేశాన్ని, రాష్ట్రాన్ని ..సర్వ నాశనం చేస్తున్న సీఎం, పీఎం

(మొదటి పేజీ తరువాయి) : జియస్టి పేరుతో ప్రజలను హింసించి సంబరాలు చేసు కున్నారు. బిజెపి నాయకులను చంద్రబాబు నాయుడు తిట్టాడు ఒకప్పుడు, జగన్ మోదీ ని తిట్టాడు. వీరు అందరు కలిసి మన దేశాన్ని, రాష్ట్రాన్ని సర్వ నాశనం చేస్తున్నారు. ఆంధ్ర రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్టు తెస్తాము అన్ని చెప్పారు. ఇంతవరకు పోలవరం ప్రాజెక్టు పూర్తి కాలేదు. పోలవరం ప్రాజెక్ట్ వస్తే మా ఆంధ్ర రాష్ట్రము అభివృధి బాటలో పొలాలు సస్య శ్యామలం అవుతాయి. పోలవరం పాజెక్ట్ తెచ్చారా ఇంత వరకు తేలేదు. చంద్రబాబు నాయుడు వేదవతి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి ఇంతవరకు పట్టించుకోలేదు. ఆర్డీయస్ కాలువ కట్టించి కోడుమూరు నియోజకవర్గం గుండ్రేవుల ప్రాజెక్టు డ్యామ్ తీసుకోని డ్యామ్ నిర్మించి పొలాలకు నీరు ఇస్తామన్నారు. ఇప్పటి వరకు ఇవ్వలేదు. మా నియోజకవర్గ ప్రజలు పక్క రాష్ట్రాలకు వలసలకు వెళ్తున్నారు. ఆలూరు లో మీటింగ్ కు వెళ్లే ప్రజలు చంద్రబాబు ని నమ్మి మేము ఓటు వేస్తే మాకు వలసల సమస్యనే తీర్చలేదు అని వాపోయారని తెలిపారు. నిరుద్యోగ భృతి అన్నారు ఇప్పటి వరకు ఇవ్వలేదు, మహిళ శక్తి అన్నారు. మహిళకు నెలకు 1500 రూపాయలు అన్నారు. ఇప్పటి వరకు ఇవ్వలేదు. విద్యార్థులకు ఒక్కొక్కరికి 1500 రూపాయలు విద్యార్థుల బ్యాంక్ ఖాతాలో వేస్తాము అన్నారు ఇప్పటి వరకు ఇవ్వలేదనీ సాంబశివుడు తెలియజేశారు. అనంతరం డిసిసి అధ్యక్షులు బి. క్రాంతి నాయుడు మాట్లాడుతూ నేడు రాష్ట్రమంతా కూడా అమరావతి సంబరాలు చూస్తూ ఉన్నాము. కాంగ్రెస్ పార్టీ కూడా అమరావతి రాజధాని కి మద్దతు పలికింది తెలుపుతూనే కొన్ని కీలకమైన అంశాలను మా రాష్ట ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్ లేవనెత్తడం జరిగింది. కానీ అవి మాత్రం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విస్మరించారు. ఈ రాష్ట్రానికి 2014 లో పునర్విభజన చట్టం తెచ్చినప్పుడు విభజన చట్టంలోని ప్రత్యేక హోదా ఈ రాష్ట్రానికి అవసరం అని ఆరోజు చెప్పడం జరిగింది. ఒక్క ప్రాంతం అందరికి కూడా అనుకూలముగా ఉండే ఒక ప్రాంతాన్ని రాజధానిగా ఎన్నో అంశాలను ప్రశ్నవిస్తూ కాంగ్రెస్ పార్టీ పునర్విభజన చేపట్టడం జరిగింది. రాష్ట్ర పునర్విభజన ఒక్క కాంగ్రెస్ పార్టీ పైనే దొబ్బుతున్నారని కానీ ఆరోజు అన్ని పార్టీలు లెటర్లు ఇచ్చాయని. నేటికీ బూచిగా చూపిస్తూవుంటే రాష్ట్ర విభజన అనేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటే కాదు అన్ని పార్టీల లెటర్లతోనే ఆరోజు విభజన జరిగిందని, ఈరోజు మీరు అందరు చూడొచ్చు ఆరోజు మద్దతు తెలిపితేనే కాంగ్రెస్ పార్టీ ప్రజల యొక్క విశ్వాసనీయతను మనమందరం గౌరవించాలి. ప్రజలు కోరుకుంటున్నపుడు ప్రజల కోసం మనము ఇవ్వాలి అని ఆరోజు మేనిఫెస్టోలో తెలంగాణ ఇచ్చాము. కాబట్టి ఆరోజు చేయడం జరిగిందని క్రాంతి నాయుడు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ప్రజా పక్షాన పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శులు రియాజుద్దీన్, చిన్న నరసింహులు, మార్కెట్ యార్డ్ మాజీ ఉపాధ్యక్షులు కే రాఘవేంద్ర రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డలో రన్ ఫర్ జీసస్ భారీ ర్యాలీ

ఆళ్లగడ్డ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: ప్రతి సంవత్సరం ఈస్టర్ పండుగ సందర్భంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆళ్లగడ్డ పట్టణంలోని క్రైస్తవ సమాజం రన్ ఫర్ జీసస్ భారీ ర్యాలీ నిర్వహించారు. సిఎస్ఐ టౌన్ చర్చి నుండి పట్టణ పురవీధుల్లో దేవుని పాటలతో క్రీస్తు స్మరణ చేసుకుంటూ రన్ ఫర్ జీసస్ యాత్ర సాగింది. ఈసందర్భంగా పాస్టర్‌లు మాట్లాడుతూ ఏసుక్రీస్తు సిలువలో మన పాపములకై మరణించి తిరిగి పునరుత్థానుడైన రోజును ఈస్టర్‌గా క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారన్నారు. ఏసు క్రీస్తు సజీవుడైన సువార్తను, క్రైస్తవుల ఐక్యతను సూచించడమే రన్ ఫర్ జీసస్ ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ పట్టణంలోని పలు చర్చిల పాస్టర్‌లు సంఘాల విశ్వాసులు కల్వరి యూత్ సభ్యులు జి జె లింకన్, బి చార్లెస్, వైయస్ ఇమ్మానియేల్, వై రాజేష్, వై అనిల్, భరత్‌కుమార్, డా.రాజ్‌కుమార్, చిన్నరాజు, ఆశోక్, కిరణ్, పలు చర్చిల సంఘ పెద్దలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమలో.. హార్టికల్చర్ హబ్‌ఏర్పాటు..!

(మొదటి పేజీ తరువాయి) : బర్జెట్ ప్రజలకు అవగాహణ కల్పించడము బర్జెట్‌అవుట్‌రీచ్ 2026,27 కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. బర్జెట్‌రూపకల్పన అనేది అన్ని శాఖల సమన్వయంతో జరిగే ప్రక్రియ అని చెప్పారు. ప్రతిపాదనల దశలోనే స్పష్టమైన ప్రణాళికలను సమర్పించడము అత్యంత ముఖ్యమని సూచియారు. గతంలో బర్జెట్‌ప్రక్రియ క్లిష్టంగా ఉండేదని ప్రస్తుతము సాంకేతిక సహాయంతో సరళీకరణ జరిగితక్కువ సమయం లోనే వివరాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. బర్జెట్ ఇన్‌బ్రీఫ్ గైడ్‌టూ బర్జెట్ వంటి పుపస్తకాల ద్వారా ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్ర విభజన అనంతరము అర్థిక సవాళ్లు ఎదురైనా అర్థిక క్రమ శిక్షణ అదాయ వనరుల పెంపుద్వారా పరిస్థితి మెరుగుపడుతోంద న్నారు. ముఖ్యంగా కమర్షియల్ టాక్స్,ఎక్సైజ్ రిజిస్టేషన్ వంటి శాఖల ద్వారా అదాయం పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. సేవా రంగ అబివృద్ధి ప్రవేటు పెట్టుబడుల అకర్షణ రాష్ట్ర అర్థిక వృద్ధికి 11శాతము నుంచి 15శాతము వరకు పెంచడము లక్ష్యమని వెల్లడించారు,. జిల్లా స్థాయిలోకూడా బర్జెట్ సంస్కరణలు అమలు చేసి ప్రజలకు ప్రయోజనము చేకూర్చాలని అదికారులకు సూచించారు. బర్జెట్ పారదర్శకత పెంపు ద్వారా ప్రజలు ప్రభుత్వ పని తీరు సమీక్షించే స్థాయి ఏర్పడుతుందని అశా బావము వ్యక్తం చేశారు.

అంధ్రప్రదేశ్ అర్థిక పరిస్థితి అందోళనకరము ఖర్చులో అదిక బాగం జీతభత్యాలకే అంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్థిక పరిస్థితి తీవ్ర అందోళన కరముగా మారింది రాష్ట్ర రాబడిలో దాదాపు 99శాతము వరకు జీతభత్యాలు పెంచునలకే ఖర్చువుతున్న పరిస్థితి నెలకొందని మంత్రి వెలడించారు.ఫిబ్రవరి నెల వరకు ఈ వ్యయం సుమారు 88వాతము ఉండగా ఈ వ్యయం మార్చి నెలలెక్కలు కలిపితే అది 99శాతానికి చేరినట్లు తెలిపారు. గతంలో 2019,20 మరియు 2020,21 అర్థిక సంవత్సరములో ఈవ్యయం వరుసగా 100వాతము 110 శాతానికి పెరిగినట్లు చెప్పారు. ఒకప్పుడు 21శాతంగా ఉన్న హెచ్‌అర్ ఖర్చులు ఇప్పుడు బారీగా పెరిగిపోవడము అర్థిక వ్యవస్థపై బారంగా మారిందన్నారు, జీతాలు పించనలతో పాటు అసుపత్రులు పాఠశాలలు మధ్యహ్న భోజన పథకము వంటి కీలక రంగాలకు నిదులు కేటాయించాల్సిన పరిస్థితి ఉండటముతో ప్రభుత్వం తీవ్ర అర్థికఒత్తిడిని ఎదుర్కొంటోందన్నారు. దేశం సగటుతో పోలిస్తే రాష్ట్ర పరిస్థితి మరింత దిగువన ఉండగా పొరుగు తెలంగాణా రాష్ట్రంలో ఈ వ్యయం కేవలము47 శాతముఉందని తెలిపారు. ఉద్యోగులకు సంబందించి సుమారు రూ 30వేల కోట్ల బకాయిలు పెండింగులో ఉన్నాయనివాఇలో బాగంగా గత మార్చి 31న రూ 6000కోట్లు ఈ ఏడాది మార్చిలో రూ 7000వేలకోట్లు విడుదల చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయంతీసుకున్నట్లు తెలిపారు. పించనులకుతొలి ప్రాదాన్య ప్రభుత్వ ప్రాదాన్యతల్లోరిటైర్డ్ ఉద్యోగుల పించనులక మొదటి స్థానము కల్పిస్తున్నట్లు తెలిపారు.

మున్సిపాల్టిలో సంస్కరణలునిర్ణయాల్లో వేగం : మున్సిపాల్టి పాలనలో కీలక సంస్కరణలు చేపట్టినట్లు చెప్పారు. గతంలో మున్సిపాల్టిలు నిదులు విడుదల అర్థిక శాఖ ద్వారా జరిగేదిన దీనివల్ల అలశ్యం చోటుచేసుకునేదని తెలిపారు.

డియంఎఫ్‌వినియోగం జిల్లాకు స్వయంనిర్ణయాదికారము : జిల్లా కలెక్టర్లవద్ద ఉండే డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ నిదులు గత ఐదేళ్లలో పూర్తిగా వినియోగించడముతో ప్రస్తుతము బ్యాలెన్సు సున్నాగా మారినట్లు తెలిపారు. **కేంద్ర పథకాల వినియోగంలో రాష్ట్రం కృషి :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 93శాతము పథకాల్లో రాష్ట్రం చురుగా బాగస్వామ్య అవుతూ ముఖ్యంగా వ్యవసాయ రంగంలో 14పథకాలను అమలు చేస్తోందని చెప్పారు.

మౌళికసదుపాయాల అబివృద్ధిబారీ ప్రణాళికలు : రాష్ట్రంలో మౌలిక సదుపాయల అబివృద్ధికి ప్రభుత్వంప్రాదాన్యం ఇస్తోందన్నారు. పోలవరము ప్రాజెక్టులతో పాటు నీటిపారుదల రంగానికిఅదిక నిదులు కేటాయించగా సుమారు రూ 10000 కిలోమీటర్ల రహదారుల నిర్మాణంనకు రూ 3000కోట్లుకేటాయించారు

బర్జెట్‌వివరాలు అదాయంవ్యం సమతౌల్యం కష్టసాద్యం : రాష్ట్ర అదాయం సుమారు రూ 234000కోట్లు కాగా అప్పులతో కలిపి మొత్తం బర్జెట్ రూ 332000కోట్లుగా ఉందని రోజువారీ ఖర్చులకు సంబందించిన రెవెన్యు వ్యయం సుమారు రూ 256000 కోట్లు కాగా దీర్ఘకాల ప్రయోజనాల కోసం క్యాపిటల్ వ్యయం పెంపుపై దృష్టిసారించారు.ఈఏడాది రూ 50000కోట్ల మూలదన వ్యయం చేయాలని ప్రణాళికలు రూపొందించామన్నారు.

పాతబకాయిల క్లీమరున్స్ కీలక చర్యలు : గత ప్రభుత్వ కాలంఓల పెండింగులోఉన్న రూ 24819 కోట్ల బిల్లులను ప్రస్తుత ప్రభుత్వం క్లియర్ చేసినట్లు వెల్లడించారు.

సంక్షేమ పథకాలకు బారీ కేటాయింపులు : రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలకు బారీగా నిదులు కేటాయించింది ఎన్టిఆర్ భరోసాకు రూ 33000కోట్లు ద్వీపం పథకానికి రూ 2000కోట్లు,తల్లికి వందనముకు సుమారు రూ 10000 కోట్లు అన్నదాతసుఖీభవాకు రూ 6600కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

పాలనా సంస్కరణలు పారదర్శకతకుప్రాదాన్యత : నిదులుకేటాయింపులో అలశ్యాన్ని తగ్గించేందుకు అన్‌లైన్‌వ్యవస్థను ప్రవేశపెట్టన్నుట్లు తెలిపారు.

జిల్లాలకు నిదులు విడుదల ప్రక్రియను వేగవంతము చేయడముతో కలెక్టర్లకు స్పష్టత పెరుగుతుందని అన్నారు. పారదర్శకతను పెంచుతూబలమైన వ్యవస్థలను నిర్ణయించడమే ప్రభుత్వలక్ష్యమని అదికారులు స్పష్టం చేశారు అనంతరము న్యాయశాఖమంత్రి మాట్లాడారు. అటుతర్వాత కలెక్టరు రాజకుమారి ప్రసంగించారు.

తిరుమల పవిత్రను కాపాడాలని కోరుతూ వైసీపీ పూజలు..

కోడుమూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : కలియుగ దేవ దేవుడైన శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ పవిత్రను కాపాడాలని కోరుతూ శనివారం కోడుమూరు వైసీపీ శ్రేణులు కోడుమూరు పట్టణం లోని శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులు ఆలయంలో ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం వైసీపీ శ్రేణులు టీటీడీ ఆలయ చైర్మన్ రామానాయుడుకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఆలయ ప్రతిష్టలను దెబ్బతీసిన రామానాయుడును తక్షణమే పదవీ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమాన్నినుద్దేశించి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జు ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ ఆలయ ప్రతిష్టతను దెబ్బతీసిన చైర్మన్ రామానాయుడును తక్షణమే చైర్మన్ పదవీ నుంచి తొలగించకుండా కూటమి ప్రభుత్వం కాపాడడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. కామనాయుడుగా మారిన రామనాయుడును చైర్మన్ పదవీ నుంచి తొలగించాలని అన్ని వర్గాల ప్రజలంతా వ్యతిరేకి స్తున్నా కూటమి ప్రభుత్వం ఇంకా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆందోళనవ్యక్తం చేశారు. అందుకే హిందూవుల మనోభావాలను కాపాడేందుకు తమ నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టుతున్నామన్నారు. ఆలయ ప్రతిష్టతను కాపాడు కునేందుకు పోరాటాం ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఆంధ్రరాష్ట్రంలోని ప్రజ లంతా సిగ్గుపడే పరిస్థితులు ఏర్పడినా ఇంకా కూటమి ప్రభుత్వం ఇంత వరకూ ఎలాంటి చర్యలు తీసుకోకుండా కొనసాగించడం సిగ్గుచేటన్నారు. పుణ్యక్షేత్రంకు చైర్మన్‌గా ఉన్న రామానాయుడు అశ్లీల కార్య క్రమాలకు పాల్పడినా చర్యలు లేక తీసుకోక పోవడా నికి కారణం ఏముందోనన్నారు. పవిత్రమైన స్థానం లో ఉండే వారు పవిత్రంగా ఉండాలి కానీ ఆపదవు లకు అపవిత్రం చేస్తే అలాంటి వారిపై ప్రభుత్వం స్పందించి పవిత్రను కాపాడాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. చైర్మన్ పదవి నుంచి తొలగించేదాకా వైసీపీ పోరాటం సాగిస్తుందని స్పష్టం చేశారు. స్థానిక వైసీపీ నాయకులు గుజరాతి ప్రవీణ్ కుమార్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు క్రిష్ణారెడ్డి, రవికుమార్‌రెడ్డి, శివరాముడు, రాఘవేంద్ర, లింగమయ్య, జగదీష్, రవిశంకర్, కరెంట్ మల్లారెడ్డి, బొర్రెల్లి సోమన్న, మాసుం, షాషా, వెంకటేష్, ప్రసాద్‌రెడ్డి, మద్దిలేటి, జీతూరి వీరన్న పాల్గొన్నారు.

టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడును పదవి నుండి తొలగించాలి

– ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి

ఆలూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడుపై వచ్చిన ఆరోపణలపై వెంటనే పదవి నుండి తొలగించాలని వైయస్సార్సీపి ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి డిమాండ్ చేశారు. శనివారం పట్టణం లోని ప్రభుత్వ వసతి గృహం నుండి స్థానిక శ్రీపాండురంగస్వామి దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతర ఆయన విలేకర్లతో మాట్లాడుతు తమ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పాండురంగస్వామి ఆలయంలో పూజలు చేయడం జరిగిందన్నారు. బి.ఆర్.నాయుడు రాసలీలలు వెలుగోలోకి వచ్చిన సి.ఎం.చంద్రబాబు నాయుడు ఆయన పై ఎలాంటి చర్యలు తీసుకోకుండ వెనకేసుకురావడం దారుణమన్నారు. రాష్ట్ర డిప్యూటి పవన కళ్యాణ్‌దీనిపై నోరు మెదపడంలేదని, సనాతన ధర్మం ఇప్పుడు ఎక్కడ పోయిందో అర్థం కావడంలేదని ఆయన ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా అదుపుతప్పిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ మల్లికార్జున, దేవనకొండ జడ్పీటిసి కిట్టు, ఆస్పరి జడ్పీటిసి దొరబాబు, జిల్లా నాయకులు బాస్కర్‌నాయుడు, ఎస్కేగిరి, చిన్నఈరన్న, యువనాయకులు వరుణ్‌రాజు, సోము,సాయి పాల్గొన్నారు.

ఇచ్చిన మాటకు కట్టుబడిన కూటమి ప్రభుత్వం

నందికొట్కూరు,ఏప్రిల్ 4,ప్రభాతవార్త: ఎన్నికలలో అన్నదాతలకు ఇచ్చిన మాటకు కట్టుబడి రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణి చేయడం జరిగిందని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయ సూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో జరిగిన మన ఆస్తి మన హక్కు అనే కార్యక్రమంలో భాగంగా 630 మంది రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు అందజేశారు. ఈ సంధర్బంగా ఇచ్చిన హామీ మేరకు అధికారం చేపట్టగానే కూటమి ప్రభుత్వం చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసి రైతన్నల హక్కులను పరిరక్షించాము. భూమే ప్రాణంగా బతికే రైతులకు భూ సమస్యలు లేకుండా చేయడం మా కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. వాటిలో తప్పులు ఉంటే తహసీల్దార్ కార్యాలయం వెళ్ళి సరిదిద్దు కోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. భూ యజమానులకు రైతులకు గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన పుస్తకాలను పూర్తిగా తొలగించి ప్రభుత్వం ఈరోజు రాజముద్రతో కూడిన రెవిన్యూ పాసు పుస్తకాలను ఇచ్చేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామంలో సి.యం.రిలీఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట యాదవ కార్పొరేషన్ డైరెక్టరు కడియం వెంకటేశ్వర్లు, టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నాలక్ష్మయ్య, పురుషోత్తంరెడ్డి, పల్లె శ్రీనువాసులు. రవి, పాల్గొన్నారు.

గులాబి రంగుగా మారిన చిన్నహోతూరు

– తన్నులు సేవ కుడుములాట మహాభాగ్యం – వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం

ఆస్పరి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మండల పరిదిలోని చిన్నహోతూరు గ్రామంలో కొలిచేవారికి కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీశివయోగి సిద్దరామేశ్వరస్వామి ఉత్సవాలలో బాగంగా శనివారం శ్రీపార్వతీపరమేశ్వరుల కళ్యాణం కుడుములాట, వీరభద్రస్వామి, తన్నులసేవ, వసంతోత్సవాలు అంబరాన్ని అంటాయి. శ్రీ'శివయోగి సిద్ద రామేశ్వరస్వామి దేవాలయ ఆవరణంలో భక్తుల జనసందోహం మధ్య పార్వతిపరమేశ్వరుల కళ్యాణం కనుల పండుగలా జరిగింది. కళ్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కానుకలు సమర్పించారు. కళ్యాణం సమయంలో అలిగిన పార్వతి వర్గీయులను శాంతింప చేయడానికి పరమేశ్వరుని వర్గీయులు కుడుములతో అవమానించారని గ్రామ పెద్దలు చెబుతున్నారు. దేవాలయం దగ్గర వీరభద్రస్వామి తలపై తట్టపెట్టుకొని త్రిశూలం చేతిలో పట్టుకొని ఓం నమశ్శివాయ అంటు భక్తులను తంతూ తిరగడం అక్కడ అనవాయితీ. ఆయన తన్ను కోసం భక్తులు ఎగబడి ఆయనతో తన్నించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం. అనంతరం వీరభద్రస్వామికి గ్రామస్తులు మిరపకాయల పొగపెట్టి శాంతింప చేస్తారు. వీరభద్రస్వామి ఉగ్రస్తుడై గ్రామ పెద్దలు ఇలా తన్నడం ఆచారం మన్నారు. అలాగే కళ్యాణం అనంతరం పార్వతి అలిగి వెళ్ళడంతో వీరభద్రస్వామి వర్గీయులు బుకుపిండి సేవా కార్యక్రమం నిర్వహించారు. వీరభద్రస్వామి వేషంలో వీరభద్రస్వామి ఆలయంలో నుండి బయటికు వచ్చి తన్నుల సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో గత కొన్నేళ్ళుగా రంగులాట కోసం ఆనవాయితీ ఉన్న ఐదు గుంతలు ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది వసంతోత్సవం రోజు ఆ గుంతల నుండి ఒక బిందె గులాభీ రంగు తీపుకొచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వసంతోత్సవాన్ని జరుపుకుంటారు. సిద్ద రామేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో కూర్చోపెట్టి నందికోల సేవతో మేళ తాళాలతో గ్రామ పురవీధుల గుండ చిన్నపెద్ద తేడా లేకుండా మహిళలతో పాటు వసంతోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి భంధోబస్తు నిర్వహించారు. ఆలయధర్మకర్త మంజునాథ్‌చ సర్పంచ్ హారికృష్ణ, ఎంపిటీసి మౌనిక, వైసిపి మండల కన్వీనర్ బసవరాజు, రిటైర్డ్ వీఆర్వో వీరభద్రగౌడ్, మాజీ సర్పంచ్ వరదరాజులు, కొంకర మధు, నెట్టప్ప, వెంకటేష్, తిమ్మప్ప చౌదరి, మనోహార్ చౌదరి, చిదానంద, శ్రీనువాసులు, కురువ మధు, ప్రహ్లాద, రుద్రప్ప పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



ఆదోనిటౌన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త; ఆదోని పట్టణంలోని ఆర్.ఆర్.లేబర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సృజనాత్మకత, క్రీడా నైపుణ్యాలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో కల్చరల్ మరియు ఆటల పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల హెచ్ఎం కె.రవి, దాత వేదవ్యాసచార్ నాగరాజు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల హెచ్ఎం కె.రవి అధ్యఓత వహించారు. కల్చరల్ కార్యక్రమాల్లో విద్యార్థులు పాటలు, నృత్యాలు, నాటికలు, వక్తృత్వం వంటి విభాగాల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఆటల పోటీల్లో పరుగుపందెం, కబడ్డీ, ఖోఖో, లాంగ్ జంప్ వంటి విభాగాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను ప్రధాన అతిథుల చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ముక్య అతిథి కె.రవి, వేదవ్యాసచార్ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. హెచ్ఎం కూడా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిడ్డా రెడ్డి, జి.వీరచంద్రయాదవ్, నిర్మల, మహేశ్వరి, హనుమంతు, బ్రహ్మానందరెడ్డి, చక్రపాణి, అఫ్రీన్, మధుసూదన్, రామకృష్ణ, శివ, రామంజి, విజయలక్ష్మి, భార్గవి, తులసి, గోవిందు, అనిల్, వికాస్, తల్లిదండ్రులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపరాదు



గోనెగండ్ల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : మద్యం తాగి వాహనాలు నడపరాదని అలాగే వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ పొంది ఉండాలని సీఐ చంద్రబాబు అన్నారు.శనివారం సాయంత్రం గంజహళ్లి క్రాస్‌రోడ్డు,మరియూ గాజులదిన్నె ప్రాజెక్టు క్రాస్‌రోడ్డు దగ్గర వాహన తనిఖీ చేపట్టారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.మద ్యం తాగి వాహనాలు నడపడం వల్ల ఇతర వాహనదారులకు కూడా ఇబ్బందిగా ఉంటుందన్నారు.ప్రతి రోజు ఈ లాంటి తనిఖీలు చేపడతామని తెలిపారు.వాహన దారులు మద్యం తాగారా లేదా అని బ్రీతింగ్ అన్‌లైజర్‌తో పరిశీలించారు.వారి దగ్గ ర ఏప దృవీకరణ పత్రాలు ఉన్నాయి.ఆర్‌సీ,డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నాయా లేదా అని ప్రతి ఒక్కరి వాహనదారుని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోలలో ప్రయాణ చేసేటప్పుడు ఓవర్ లోడ్ ప్రమాదకం కావున అందులో ప్రయాణం చేయవద్దని ప్రయాణికులకు సూచించారు.అలాగే వాహనాలలో ఏమైన అనుమతిలేని వస్తువులను రవాణ చేస్తున్నారా అనే అనుమానంతో కూడా వాహనాలను తనిఖీ చేశారు.అనంతరం ప్రయాణికులకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మైనర్ల డ్రైవింగ్ చట్టపరంగా నేరం..

: మైనర్ల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్ఐ.. : పలు వాహనాలకు జరిమాన విధింపు..

కోసిగి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : వాహనాలు నడిపే విషయంలో మైనర్లు ద్విచక్రవాహ నాలను, ఆటోలను, నాలుగు చక్రాల వాహనాలను నడపరాదని, మైనర్లు డ్రైవింగ్ చేస్తే చట్టపరంగా నేరమని కోసిగి ఎస్ఐ రమేష్‌రెడ్డి అన్నారు. శనివారం పోలీసు స్టేషన్ పరిధిలో మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. రోడ్లపై తిరుగుతున్న వివిధ రకాల వాహనాలను పర్యవేక్షించి ద్విచక్ర వాహనాలను నడుపుతున్న మైనర్లను గుర్తించినట్లు చెప్పారు. ఈ మైనర్లకు సంబందించిన తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలువనంపి వారికి ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. మున్ముందు ఇలాంటి సంఘటనలు తిరిగి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. ఇక మోటర్ వాహన చట్టం ప్రకారం అవసరమైన రికార్డులు లేని వాహనాలకు జరిమానను విధించారు. ఈలాంటి అవగాహన ప్రజల్లో కలగాలని ఈ ప్రత్యేక డ్రైవ్‌ను ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ రమేష్‌రెడ్డి తెలిపారు.

మద్దికెర పంచాయతీలకు స్పెషల్ అధికారుల నియామకం

మద్దికెర, ఏప్రిల్ 4, ప్రభాతవార్త; మద్దికెర మండలంలో ఉన్న ఎనిమిది గ్రామ పంచాయతీలకు జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక అధికారులను నియమించారు. మద్దికెరకు కొండయ్య, ఎం.అగ్రహారంకు గుండాల నాయక్, పెరవలికి విజయలక్ష్మి, బురుజులకు శివకుమార్, బసినేపల్లికి రంగస్వామి, హంపకు రవి, బొమ్మనపల్లికి లక్ష్మన్న, యడవల్లికి విజయలక్ష్మిలను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించారు. ఆదేశాలు అందుకున్న అధికారులు వారి వారి స్థానాల్లో బాధ్యతలు చేపట్టారు.

ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు బహుమతుల ప్రదానం

మద్దికెర, ఏప్రిల్ 4, ప్రభాతవార్త; మండలకేంద్రమైన మద్దికెరలోని ఆదర్శ పాఠశాలలో శనివారం కల్చరల్ అండ్ స్పోర్ట్స్ యాక్టివిటీస్ వీకెండ్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా ఎంఈఓ-2 మోహన్ చేతులమీదుగా విజేతగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక క్రీడా కార్యక్రమాలను అలవర్చుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ నాగరాజు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

డైవర్షన్ పాలిటిక్స్‌లో దిట్ట చంద్రబాబు - ధారా సుధీర్

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబునాడు డైవర్షన్ పాలిటిక్స్‌లో దిట్ట అని వైకాపా నందికొట్కూరు నియోజక వర్గం సమన్వయకర్త ధారా సుధీర్ ఆరోపించారు. శనివారం ఆయన శ్రీరంగనాధుని సన్నిదిలో ప్రత్యేక పూజలుచేయించారు.ఆయన విలేకర్లతో మాట్లాతూ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో తన వైఫల్యం ఎక్కడ బయటపడుతుందో అన్న భయంతో చంద్ర బాబు ప్రజల దృష్టి మరల్చేందుకు పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాదం విషయాన్ని తెరపైకి తెచ్చిన తన తుచ్చ రాజకీ నైజాన్ని మరోసారి బయట పెట్టుకున్నారన్నారు. లడ్డూలో జంతు కొవ్వు కలిపారని భక్తుల మనోభావాలను చంద్రబాబు దెబ్బతీసేలా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. టిటిడీ చైర్మన్ పదవికీ బిఆర్ నాయుడు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అసాంఘిక, అనైతిక చర్యల బయటకు వచ్చినా బిఆర్ నాయుడుతో ఎందుకు రాజీనామా చేయించడం లేదో ముఖ్య మంత్రి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. జెడ్పీటిసీ సభ్యులు పోచా జగదీశ్వరరెడ్డి, యుగంధర్ రెడ్డి,సోమల సుధాకర్ రెడ్డి ,వైకాపా మండల కన్వీనర్ తోకల కృషారెడ్డి, రాష్ట్ర ఎస్సీసెల్ జనరల్ సెక్రటరీ వైవి రమణ,జిల్లా అధికార ప్రతినిధి నాగార్జునరెడ్డి,జిల్లా ప్రధానకార్యదర్శి తిరమలేశ్వర రెడ్డి, తరుణ్ కుమార్ రెడ్డి, రాదాక ్రష్ణారెడ్డి,నరేష్ కుమార్ రెడ్డి,నక్కా మల్లికార్జున పాల్గొన్నారు.

బి.ఆర్.నాయుడిని పదవి నుంచి తొలగించాలి



మంత్రాలయం, ఏప్రిల్ 04, ప్రభాతవార్త; తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ పదవి నుంచి బి.ఆర్.నాయుడిని వెంటనే తొలగించాలని టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డి అన్నారు. శనివారం మంత్రాలయంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో విశేష పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. నారీకేళాలు సమర్పించి బి.ఆర్.నాయుడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టీటీడీ పవిత్రను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ హోటల్ పరమేష్, అల్లింగప్ప, ఎంపీటీసీ వెంకటేష్‌శెట్టి, వైసీపీ నాయకులు మల్లికార్జున, జనార్ధన్‌రెడ్డి, వీరారెడ్డి, వెంకట్‌రెడ్డి, వీరేష్ పాల్గొన్నారు.

జమ్మన్న కుటుంబానిక అండగా ఉంటాం



నంద్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త ప్రతినిధి : నంద్యాల 39వ వార్డువైసిపి నాయకులు జమ్మన్న మృతి పార్టికి తీరని లోటని మాజీ యంయల్ఎ శిల్పారవిచంద్రకిశోరురెడ్డి అన్నారు. నంద్యాల మున్సిపాల్టి పరిదిలోని 39 వార్డు వైసిపి నాయకులు జమ్మన్న ఇటీవల మృతి చెందారు. దీనితోమాజీ యంయల్ఎ శిల్పారవి చంద్రకిశోరురెడ్డి శనివారము అయన ఇంటకి వెళ్లి కుటుంబసభ్యులను ఓదర్చారు. అయన పార్టికి చేసిన సేవలు మరువ లేని అయనకుటుంబానికి పార్టితో పాటు తాను అండగ ఉంటానని చెప్పారు.

సిఎం చంద్రబాబును కలిసిన కో-క్లస్టర్ మద్దిలేటిగౌడు



పగిడ్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : ఆంధ్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబును నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం కో-క్లస్టర్ ఈ.మద్దిలేటి గౌడు కలిశారు. మంగళగిరిలోని రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కో-క్లస్టర్ శిక్షణా నిర్వహించడం జరిగిందనీ నంద్యాల పార్లమెంటు యువనాయకుడు మండల కో-క్లస్టర్ మద్దిలేటి గౌడు శనివారం సాయంత్రం తెలిపారు. కో-క్లస్టర్ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సిఎం చంద్రబాబు నాయుడు హాజరయి. సిఎం హోదాను పక్కన బెటి కో- క్లస్టర్ల మధ్య కూర్చోవడం విశేషమన్నారు. లక్ష్మాపురం గ్రామసమస్యలు సిఎం చంద్రబాబు నాయుడు దృష్టకి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందిచి సమస్యలు లెటర్ ద్వారా అందజేయాలనీ తెలిపారన్నారు. నందికొట్కూరు మండలం కో-క్లస్టర్ రాజశేఖర్, పగిడ్యాల మండలం నుంచి తాను శిక్షణా కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందనీ ఈ.మద్దిలేటిగౌడు తెలిపారు.

బైక్ పై నుండి కింద పడి ఒకరు మృతి



డోన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : డోన్ మండల పరిధిలోని మల్కాపూర్ సమీపంలో శనివారం జరిగిన ప్రమాదవశాత్తు బైక్ పై నుండి కింద పడి ఫక్రుద్దీన్ 60 సంవత్సరాలు మృతి చెందగా జాంగిర్ అనే వ్యక్తికి ఒక కన్ను పోయినట్లు స్థానికులు తెలిపారు వివరాలకు వెళితే డోన్ కొండపెటకు చెందిన ఫక్రుద్దీన్ జాంగిర్లు ఇద్దరు డోన్ నుండి మల్కాపురం కు మోటార్ సైకిల్ పై వెళ్లి తిరిగి డోను కొస్తున్న సమయంలో మల్కాపురం కరెంట్ ఆఫీస్ దగ్గర రోడ్డు మరమ్మత్తుల కోసం ఏర్పాటు చేసిన కంకర ను తప్పించబోయి కిందపడి నట్లు సమాచారం స్థానికులు వెంటనే గాయపడిన వారిని డోన్ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా ఫక్రుద్దీన్ అనే వ్యక్తి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు జాంగిర్ ను మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది డోన్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ఘనంగా ఫ్యామిలీ ఫస్ట్ సంబరాలు

ఆదోని, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : మండలంలో మండిగిరి మేజర్ గ్రామ పంచాయతీలోని శ్రీచైతన్య1 ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఫ్యామిలీ ఫస్ట్ సంబరాలు కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ గౌసియా ఖానం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గౌసియా ఖానం మాట్లాడుతూ ఫ్యామిలీ ఫస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశం చదువు అనే మానసిక ఒత్తిడి తగ్గించి ప్రస్తుతం సమాజంలో కనుమరుగవుతున్న నైతిక విలువలు పెద్దలను గౌరవించడం, తల్లిదండ్రులను ప్రేమించడం ఇతరులకు సహాయం చేయడం వంటి క్రమశిక్షణ గల వ్యక్తిత్వాన్ని పెంపొందించడమే అన్నారు. ఫ్యామిలీ ఫస్ట్ కార్యక్రమంలో భాగంగా పాటలు,నృత్యాలు వంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. విజయం సాధించిన విద్యార్థులను ఏజీఎం సురేష్, ఆర్ఐ రంగారెడ్డి,అకాడమిక్ కో ఆర్డినేటర్ నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ గౌసియా ఖానం, ఏవో అశోక్,అకాడమిక్ డీన్ అశోక్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

పర్వతారోహకుడికి గోనెగండ్లలో ఘన సన్మానం

గోనెగండ్ల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : హిమాచల్ ప్రదేశ్‌లోని పటల్‌పీక్ శిఖరాన్ని అధిరోహించిన గోనెగండ్లకు చెందిన పర్వతారోహకుడు రాజ్‌కుమార్‌ను శనివారం గోనెగండ్లలోని ఎస్సీ కాలనీ వాసులు, టీడీపీ నాయకుడు అడ్వకేట్ వెంకటేశ్వర్లు, జిల్లా డప్పు కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి కరుణాకర్ ఘనంగా శాలువ కప్పి, పూల మాలలతో సన్మానిం చారు.రాజ్‌కుమార్ మాట్లాడుతూ పర్వతారోహణం చేయడం ఒక అనుభూతిఅని అన్నారు. ఎమ్మిగ నూరు నియోజకవర్గంలోని కొంత మంది పర్వతారోహణం చేసేందుకు ఆర్థిక సహాయం అందించారని తెలిపారు. టీడీపీ నాయకుడు అడ్వకేట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గోనెగండ్లకు చెందిన యువకులు పర్వతాలను అధిరోహించడంలో దిట్ట అని అన్నారు. రాజ్‌కుమార్ మరిన్ని పర్వతాలు అధిరోహించి గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు.మారెస్, వినోద్,రంగముని,యువకులు పాల్గొన్నారు

నిప్పు కాజేసిన పసి ప్రాణం..

జంపాపురం (కోసిగి), ఏప్రిల్ 4, ప్రభాతవార్త : నిప్పు విషయంలో చిన్న పిల్లలను దూరంగా ఉంచాలి.. కానీ అదే నిప్పు పసిప్రాణంను కాజేసిన సంఘటన కోసిగి మండలంలోని జంపాపురం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది.. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు జంపాపురం గ్రామానికి చెందిన రంగాపురం దేవేంద్రరెడ్డి మనుమరాలు అంటే రంగనాథరెడ్డి కుమార్తె వర రంగాప్రియ(7) అనే బాలిక గత మార్చి నెల 23వ తేదిన తన ఇంటో ఆటలాడుకుంటున్నది.. ఆ రోజు ఆ బాలికకు తల్లి దండ్రులు సిల్క్ దుస్తులను వేసారు.. ఇంట్లో ఉన్న ఆ చిన్నారి అగ్గిపెట్టెతో ఆటలాడుకున్నది.. ఈ నేపథ్యంలో గీచిన అగ్గిపుల్ల పాప బట్టలపై పడింది. పెద్దలు ఇంట్లోకి పరిగెత్తేలోపే పాప బట్టలు పూర్తిగా కాలిపోయి శరీరానికి అంటుకున్నాయి. పాప అపస్మారక స్థితిలోకి చేరుకుంది. గమనించిన కుటుంబీకులు వెంటనే ఆదోని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళా ్లరు.. అక్కడ ప్రాథమిక వైద్యం అందించి వెంటనే కర్నూలుకు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. పాప మృతదేహాన్ని జంపాపురం గ్రామానికి తీసుకొచ్చారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్సీపి జిల్లా కార్య దర్శి మురళీమోహన్‌రెడ్డి జంపాపురం చేరుకుని చిన్నారి రంగాప్రియ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్లలర్పించారు.. చిన్నారి ప్రియ మృతి పట్ల ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి, యువనేత ధరణీధర్‌రెడ్డిలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు.. కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని మురళీమోహన్‌రెడ్డి కోరుకున్నారు.

ప్రభుత్వ పథకాల అమలు శాతం పెంచాలి..

కోసిగి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ద్వారా అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అవసరమైన శాతాన్ని పెంచాలని స్త్రీ, శిశు సంక్షేమం మంత్రాలయం శాఖ సీడీపీవో రాజేశ్వరీ తెలిపారు. శనివారం సీడీపీవో రాజేశ్వరీ కోసిగిలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి బాయితో కలసి తనిఖీ చేసారు. జంపాపురంలోని రెండో అంగన్‌వాడీ కేంద్రంను, సజ్జలగుడ్డం, కోసిగిలోని 17వ అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు.. ఈ కేంద్రాలలో అమలు చేస్తున్న పథకాలపై ప్రజలను అడిగి తెలుసుకునా ్నరు. అనంతరం గ్రామంలో కలయ తిరిగి ప్రతి ఇంటిని సందర్శించి సంక్షేమ పథకాల గురించి వివరించి ప్రభుత్వం నుండి వస్తున్న ఫోన్‌లకు స్పందించాలని కోరారు. అనంతరం వివిద అంగన్‌వాడీ కేంద్రాల రికార్డులను పరిశీలించారు..

సిగ్నల్స్ వద్ద చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని వినతి

ఆదోనిలీగల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త; సిగ్నల్స్ వద్ద చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దిలీప్ దోక అసిస్టెంట్ కమిషనర్‌కు శనివారం వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ ఆదోని పట్టణంలోని ప్రధాన రహదారుల వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ప్రజలు ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఎండ నుంచి రక్షణ కలిగించే విధంగా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున కోరడం జరిగిందన్నారు. ఆదోని పట్టణాధ్యక్షుడు సాయినాథ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతిరావు, ఆదోని యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దేవిశెట్టి వీరేష్, భారత జాతీయ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనిత్‌రాయల్, మాణిక్యరావు, రామన్న యాదవ్, నిసార్ అహ్మద్ పాల్గొన్నారు.

శ్రీవివేకానంద హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ

పాములపాడు, ఏప్రిల్ 4, ప్రభాతవార్తః జాతీయస్థాయిలో ఎంఐ చాంఫియన్ టెస్టులో పాములపాడు శ్రీవివేకానంద హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిబ కనబరిచారు. ఎంఐ చాంఫియన్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అల్ ఇండియా సైన్స్, మ్యాథ్స్, ఇంగ్లీషు ఛాలెంజింగ్ టెస్టులో వివేకానంద విద్యార్థులు 4వ ర్యాంకు నుండి 9వ ర్యాంకు వరకు సాధించి గోల్డ్‌మెడల్ సాధించారు. ఈటెస్టులో 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థుల వరకు పాల్గొన్నారు. 24 గోల్డ్‌మెడల్స్, 13 సిల్వర్ మెడల్స్, 6 బ్రాంచ్‌మెడల్స్ సాధించారు. ఈప్రశంస పత్రాలు, గోల్డ్‌మెడల్స్‌ను తహశీల్దార్ సుభద్రమ్మ, ఎంఈవో సుహాసినిలు అందజేసి అభినందించారు. ప్రతిభ కనబరిచిన వారిలో ఉమాశ్రీ, అనిష, అయాజ్ అలి, విష్ణువర్ధన్, ప్రశాంత్, దీక్షిత, వర్షిణి, ఇశాంత్ చంద్రలు సాధించారు. వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు జాతీయస్థాయిలో చాలెంజింగ్ టెస్టులో పాల్గొని గోల్డ్‌మెడల్‌సాధించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్ గోపాల్, డైరెక్టర్ దేవిక, పుల్లన్నయాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా మొదటి వార్షికోత్సవ వేడుకలు



రుద్రవరం, ఏప్రిల్ 4, ప్రభాతవార్తః రుద్రవరం మండల పరిధిలోని నల్లమల అటవీతీర ప్రాంతంలో అందాల సొగసులతో చూడముచ్చ టగా ప్రకృతి అందాల ఒడిలో వెలసిన శ్రీదొర్వి చెంచులక్ష్మీనరసింహాస్వామి నాగప్రతిష్ట, ధ్వజ ప్రతిష్ట ప్రధమ వార్షికోత ్సవ వేడుకలు శనివారం అంగరంగవైభవంగా కన్నులపండువగా జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సిరివెళ్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాము, రుద్రవరం ఎస్ఐ జయప్పలు హాజరయి స్వామివారికి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి అనంతరం యజ్ఞ హోమ కార్య క్రమంలో పాల్గొని పూర్ణహుతి కార్యక్రమం నిర్వహించారు. వీరిరాక సందర్భంగా ఆలయ నిర్వాహకులు వారికి ముందుగా ఘనస్వాగతం పలికారు. అనంతరం వారికి స్వామివారి జ్ఞాపికను పూలమాల వేసి అందించారు. ఈకార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి సేవకు పాత్రులయ్యారు. అనంతరం వివిధ భజన బృందాలచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా భక్తులను కోలాట కార్య క్రమం అకట్టుకుంది. వార్షికోత ్సవానికి వచ్చిన భక్తాదులందరికి ఆలయనిర్వాహకులు భోజనవసతి ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పోలా గురుమూర్తి, గాంతి బండల శ్రీను, ట్రెజరీ ఈడిగ నరసింహులు, ఓబులయ్య, ఏర్వ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం పరమానందం : వడ్డే రాజేశ్వరి



డోన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : అన్నదానం హిందూ సంప్రదాయంలో అన్ని దానాల కన్నా అత్యంత గొప్పదిగా భావిస్తారని తెలిపారు అందులో భాగంగా శనివారం డోన్ ప్రభుత్వాసుపత్రిలో దాదాపు వందల మందికి తన భర్త వడ్డే రామ్మోహన్ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు వడ్డే రాజేశ్వరి వడ్డే కిరణ్ తెలిపారు స్ఫూర్తి సేవాసమితి నాయకుల సంప్రదించి తన భర్త వడ్డే రామ్మోహన్ జ్ఞాపకార్థం పేదలకు అన్నదానం చేయాలని తెలపడంతో స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నటువంటి పేషెంట్లు డాక్టర్లకు అక్కడకు వచ్చినటువంటి ఇతర ప్రయాణికులకు అందరికీ అన్నదాన అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు వడ్డే రామ్మోహన్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం చేపడతారని రాజేశ్వరి కుమారుడు కిరణ్ తెలిపారు ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సేవ సమితి సభ్యులు డాక్టర్లు పాల్గొన్నారు.

బి ఆర్ నాయుడు ను తొలగించండి



డోన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బిఆర్ నాయుడు ను విధుల నుండి వెంటనే తొలగించాలని రాష్ట్ర మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి జిల్లా వాలంటరీ విభాగ అధ్యక్షులు పోస్ట్ ప్రసాదులు డిమాండ్ చేశారు శనివారము వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం దేవాలయం ముందర తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బిఆర్ నాయుడు అనైతిక కార్యకలాపాలు ఆయన వ్యవహార శైలి తిరుమల పవిత్రతను రోజురోజుకు దిగజారుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రం ఎటువంటి స్పందించకపోవడం బి ఆర్ నాయుడు చేస్తున్న అరాచకాలకు ముఖ్యమంత్రి వత్తాసు పలుకుతున్నట్లు కనపడుతుందని వారు వాపోయారు ఇప్పటికైనా బిఆర్ నాయుడు చేస్తున్న అరాచకంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి బి ఆర్ నాయుడు తొలగించే ఏర్పాటు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని ప్రజలకే సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బద్దల రాజకుమార్ మండల అధ్యక్షులు సోమేశ్ యాదవ్ 30 వ వార్డు గడ్డం సురేష్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామచంద్రుడు సీనియర్ న్యాయవాది నాగభూషణం రెడ్డి దొరపల్లి చిరంజీవి పూజారి వంశీ పాలుట్ల చంద్ర రఘురాం ఆర్ట్ రమణ నాగేంద్ర మూర్తి 27 వ వార్డు రవి గౌడు డీలర్ కృష్ణ డీలర్ సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

04 page 2_04 page 2.qxd 04-04-2026 PM 10:53 Page 1

వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోండి

: గ్రామీణ నీటి సరఫరా ఇంజనీర్లు గ్రామాల్లో పర్యటిస్తూ సమస్యలను ముందుగానే పరిష్కరించాలి
: జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్..

నంద్యాల, ఏప్రిల్ 04, ప్రభాతవార్త ప్రతినిధి :
జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన బడ్జెట్ అవుటీరీచ్ 2026-27 కార్యక్రమం అనంతరం, వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా ఆర్డబ్ల్యూఎస్ మరియు పబ్లిక్ హెల్త్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో ఉన్న బోర్‌వెల్స్‌కు తప్పనిసరిగా జియోమ్యాపింగ్ చేయాలని, అలాగే మరమ్మతు చేయగలిగేవి, చేయలేనివి ఎంతమేర ఉన్నాయో వివరాలు సేకరించాలని సూచించారు. ఆర్డబ్ల్యూఎస్ జూనియర్ ఇంజనీర్లు నిరంతరం గ్రామాల్లో పర్యటిస్తూ నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందుకోసం నియోజకవర్గాల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. సమాచార మాధ్యమాల్లో వెలువడే త్రాగునీటి సమస్యలపై వెంటనే స్పందించి, జిల్లా కలెక్టర్‌కు నివేదికలు అందజేయాలని ఆదేశించారు.త్రాగునీటి సరఫరాలో విద్యుత్ అంతరాయం లేకుండా అవసరమైన చోట ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అలాగే అవసరాన్ని బట్టి డీఎంఎఫ్ నిధులను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్‌ను సూచించారు.

రాజధాని వ్యతిరేఖతతో సీమలో వైసిపి ప్రజలు నమ్మెపరిస్థితి లేదు

నంద్యాల, ఏప్రిల్ 4,ప్రభాతవార్తప్రతినిధి :
ఏపి రాజదాని కోసం బారత దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టిలో పార్లమెంటులో మద్దత్త ఇస్తే వైసిపి వ్యతిరేకించి సీమలో కూడా ప్రజల నమ్మె పరిస్థితి పోగొట్టుకున్నదని రాష్ట్ర రోడ్డుభవనాలు,పెట్టుబడులు, మౌళికవసతుల శాఖ మంత్రి బీసి జనార్ధనరెడ్డి అరోపించారు. శనివారము మంగళగిరిలో పార్టి కార్యాలయంలో ప్రజల దర్బారులో పాల్గొన్నారు. ఈసందర్భముగా ప్రజలు ఇచ్చిన అర్జిలను స్వకరించారు. దాదాపు 90శాతము సమస్యలకు అక్కడి నుండే అదికారులకు పోన్ చేసి సమస్యలను పరిస్కరించారు. మిగగతా 10శాతము సమస్యలు చట్టం పరిదిలో ఉంటాయిన కాబట్టి వాటిని త్వరలో పరిస్కారము చూపించేందుకు కృషి చేశారు. ఈ దర్బారులో సమస్యలు చెప్పుకోవడానికి ప్రజలు క్యూకట్టారు.అక్కడి నుండే అయన మాట్లాడుతూ ఇండియాలో ఉన్న అన్ని రాజకీయ పార్టిలు అమరావతికి మద్దత్తు తెలిపితే ఒక్క వైసిపి పార్టి మాత్రము

వ్యతికరేకించిందన్నారు. 5 సంవత్సరాల కాలం ముఖ్యమంత్రిగా ఉన్నావే ఏమి అబివృద్ది చేశావు చెప్పాలని ప్రశ్నించారు. మీ కరపత్రము అయిన పత్రికను అడ్డుపెట్టుకుని ఏదో ఒకటి అంటావు. దానికి ప్రశ్న మీరే వేస్తారుజవాబు కూడా మీరు చెబుతున్నారు. మేము ఓర్వకల్లు వద్ద 2016 2018 మద్యలో విమానాశ్రయము నిర్మాణము చేపట్టితే మీరు వచ్చి రెండవ మారు ప్రారంబిస్తారు. ఏమి తెలియని మీ తండ్రి విగ్రహాన్ని అక్కడ ఏర్పాటు చేశారు.దీనిని ఏమంటారంటే ఎవరికో పుట్టిన బిడ్డను నాబిడ్డ అని ఎత్తుకున్నట్లు ఉందని ఎద్దెవా వేశారు. ఈదేనా మీ అబివృద్ది అంత ఎందుకు మా బనగాపల్లె నియోజకవర్గంనకు వచ్చి ఏడాదినర్ర కాలంలోకుందూ నదిపై రిజర్వాయరు నిర్మిస్తానని చెప్పి శిలాపలక వేశారు దానికి మోక్షంలేదు. అందుకే సీమ ప్రజలు కూడా మీ పార్టిని నమ్మలేని పరిస్థితులు వచ్చాయని అరోపించారు.

స్వర్ణ ఆంధ్ర లక్ష్యం 2047

ఎమ్మిగనూరు రూరల్ ఏప్రిల్ 04 ప్రభాతవార్త :
ఎమ్మిగనూరు పట్టణం లో మండల పరిషత్ కార్యాలయం లో 20262027 బడ్జెట్ అవుట్ రిచ్ కార్యక్రమం లోఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. శనివారం ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధిని వేగవంతం చేయడానికి రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, మౌలిక వసతుల రూపొం దిస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకుంటు న్నామని అలాగే 202627 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం అవసరమైన నిధులను సమకూర్చేందుకు ప్రభుత్వం దృష్టి తీసుకపోతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పిడి, మూడు మండలాల ఎంపీడీవోలు,మున్సిపల్ కమిష నర్, తహసీల్దార్,టీడీపీ మండల, టౌన్ నాయకులు పాల్గొన్నారు.

క్రైస్తవులు ఐక్యత చాటుతూ రన్ ఫర్ జీసస్

కర్నూలు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :
క్రైస్తవులు శనివారం రన్ ఫర్ జి ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు క్రైస్తవ ఐక్యత కొరకు రన్ ఫర్ జీసస్ కార్యక్రమం చేపట్టారు కోల్స్ చర్చి ఆవరణంలో శనివారం ఉదయం ప్రారంభ కార్యక్రమం జరిగింది కార్యక్రమంలో కర్నూలు ఎంపీ నాగరాజు బిషప్ గోరంట్ల జానేష్ ఆర్ఆర్బి సజీవరాజు సజీవన్ సామ్యూల్ అనిల్ పాల్గొన్నారు ప్రార్థనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు రన్ ఫర్ జీసస్ కార్య క్రమం కర్నూల్ పట్టణంలో దశాబ్ద కాలం నుంచి నిర్వహిస్తున్నారని యువతను ఆధ్యాత్మిక చింతన వైపు నడిపించేందుకు క్రీస్తు సన్మార్గంలో యువత నడవాలని వక్తలు అభిప్రాయపడ్డారు క్రీస్తు పునరుద్దాన విషయాన్ని లోకానికి అంతా చాటేందుకు రన్ ఫర్ జి ఎస్ కార్యక్రమం తోడ్పాటు నిస్తుందని క్యాథలిక్ బిషప్ గోరంట్ల జానేష్ అభిప్రాయపడ్డారు కోల్స్ చర్చ్ నుంచి రన్ ఫర్ జీసస్ ప్రారంభమైంది స్టేట్ బ్యాంక్ సర్కిల్ మీదుగా ఐదు రోడ్ల కూడలిన్ రాజు విహార్ కలెక్టరేట్ సి క్యాంప్ మీదుగా క్యాథలిక్ డిసెప్ట్ చర్చి లో ముగిసింది ఈ కార్యక్రమంలో అనేకమంది క్రైస్తవులు క్రీస్తు పునరుద్దాన వాక్యాన్ని బోధిస్తూ వెళ్లారు కార్యక్రమంలో చైర్మన్ ఆర్ఆర్బి సజీవరాజు సెక్రెటరీ జయకర్ ట్రెజరర్ సురేష్ బాబు పాస్టర్ సజీవన్ తదితరులు పాల్గొని రన్ ఫర్ జీఎస్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

దేవస్థానం ప్రతిష్టకు మచ్చ తెచ్చిన బిఆర్ నాయుడును తొలగించాలి

కర్నూలు అర్బన్ ఏప్రిల్ 4 ప్రభాతవార్త :
టి.టి.డి చైర్మన్ బి.ఆర్ నాయుడును తక్షణమే పదవి నుండి తొలగించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి వైసిపి నాయకులతో కలిసి ప్లకార్డులు ప్రదర్శించి, గుడిలో టెంకాయలు కొట్టి, డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బి.ఆర్ నాయుడు వ్యవహార శైలి, ఇటీవల వెలుగులోకి వచ్చిన వివాదాలు, దేవస్థానం ప్రతిష్టకు మచ్చ తెస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం వంటి పవిత్ర సంస్థలో ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడటమే ముఖ్యమని, అలాంటి సందర్భంలో వివాదాలకు కారణమవుతున్న వ్యక్తులు ఆ పదవిలో కొనసాగడం సరైనది కాదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బి.ఆర్. నాయుడిని పదవి నుండి తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.స్టేట్ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

పాఠశాల పై చర్యలు తప్పవు

ఆదోని క్రైమ్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: ఆదోని పట్టణంలో ని హనుమన్ నగర్ లో ఉన్న శ్రీ బాలాజీ విద్యానికేతన్ పాఠశాల పై చర్యలు తీసుకుంటామని డిఇఒ సుధాకర్ తెలిపారు శనివారం పాఠశాలను సందర్శించి ఘటనకి కారణమైన వివరాలను సేకరించి విచారణ చేపట్టారు పాఠశాల గది పైకప్పు పెచ్చులూడి పడిన ఘటనలో చరణ్ వినోద్ అనే విద్యార్థులు గాయల పాలైన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది గుడ్ ఫ్రైడే రోజు స్కూలు నిర్వహించి నిబంధనల అతిక్రమించారని స్కూలు యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఘటనకు స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ విచారణ చేపట్టారు ఘటన కు మాత్రం నిర్లక్ష్యం కారణం అని విచారణలో తేలిందని పూర్తి సమాచారాన్ని ఉన్నత అధికారులకు పంపుతామని తదుపరి చర్యలు ఉంటాయని డిఈవో తెలిపారు

బండలాగుడు పోటీలను ప్రారంబించిన.. మాండ్ర,ఎమ్మెల్యేలు

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 4, ప్రభాతవార్త
ఉమ్మడి కర్నూలు జిల్లాకు సాగునీరు.తాగునీరు అందించే ప్రధాన జలాశయమైన తుంగభద్ర డ్యాంలో నీరు అడుగంటుతున్న సమయంలో కెసి కెనాల్ ఆయకట్టు రైతులకు సాగునీరు అందిస్తున్న ముచ్చమర్రి ఎత్తిపోతల పదజకం రైతులకు జీవనాడిగా గుర్తింపు పొందిందని టిడిపి నంద్యాల నియోజకవర్గం ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. తర్తూరు రంగనాధజస్వామి తిరుణాల సందదర్భంగా శనివారం సీనియర్ విభాగానికి చెందిన ఎద్దుల పెద్ద బండలాగుడు పోటీలను మాండ్ర, ఎమ్మెల్యేలు ప్రారంబించారు. ఈ సందర్భంగా మాండ్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. ఈ రబీ సీజన్‌లో కెసి కెనాల్ ఆయకట్టుకు నీరందక పంటలు ఎండిపోతున్న సమయంలో ముచ్చమర్రి ఎత్తిపోతల సాగు నీటి విడుదల చేసి రైతులను ఆదుకోవడం చూశామన్నారు. గత సంవత్సర నందికొట్కూరు నియోజక వర్గ పర్యటకు సిఎం వచ్చినపుడు మిడ్తూరు ఎత్తిపోతల పదజకం మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ పదజకానికి త్వరలో శంకుస్థాపన చేయడం జరుతుందన్నారు. ఈ పదజకం అమలు లోకివస్తే మద్దిగుండం చెరువు, పారుమంచాల చెరువులతోపటు, జూపాడుబంగా ్ల , మిడ్తూరు మండలాలకు తాగు నీరు కూడ ఇవ్వడం

జరుతుందన్నారు. ప్రస్తుతం రైతులు పండించిన శెనగలు, కందులు కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా మద్దతు ధరతో కోనుగోలు చేయడం జరుగుతుందన్నారు. త్వరలో మొక్కజొన్నలు కోనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి పెన్నన్న, సంక్షేమ పదజకాలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ ఒంగోలు జాతి పశువుల పరిరక్షణకు ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. గత ప్రభుత్వాలు పశు సంరక్షణ, జాతి అభివ ృద్ధిని రైతుల ఆసక్తికే వదిలేయడం జరిగిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు పశువుల గణాంకాల పెరుగుదలకు దోహదపడనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మెన్ వీరం ప్రసాదరెడ్డి, రాష్ట్రయాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లయాదవ్ ,ఆలయ కమిటీ చైర్మెన్ మందడి నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, మండల టిడిపి కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, కెసి కెనాల్ డిస్ట్రూబ్యూటరి చైర్మెన్ పరమేశ్వరరెడ్డి, సొసైటీ చైర్మెన్ పిక్కిలి శ్రీనివాసులు, క్లస్టర్ ఇన్‌చార్జు గిరీశ్వరరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, దొరబాబురెడ్డి, కోట్ల నారాయణరెడ్డి మాజీ సర్పంచ్ సొంఠి రవికాంత్, రవియాదవ్, రమణారెడ్డి రాముడు, దొడ్డా సుదాకర్ తదితరులు పాల్గొన్నారు.

నష్ట పోతున్న ప్రభుత్వ అస్తులు..!?

నంద్యాల, ఏప్రిల్ 4,ప్రభాతవార్తప్రతినిధి
రాజకీయాలు చేసి సొంత అస్తులు అమ్ముకుని చివరి దవలో ఏమిలేక కట్టుబట్టలు,చివరకు బ్యాంకులోను కారు కొనుగోలు చేసి దాని కంతు కట్టడానికిజీతాన్ని వెచ్చిన లాల్‌బహుదూర్ శాస్త్రి లాంటి వారు చేసిన నాటి రాజకీయాలు చూసి నేటి రాజకీయలు చూస్తే జనం చీ కొట్టుతున్నారు ఒక్క సారి యంయల్ఏ, యంపి అయితే చాలు తరతరాలు కూర్చోని తిన్న తరగని అస్తులు సంపాదిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లకు కానులు చల్లి గెలిచిప పిదప అంతకు నూరురెట్లు సంపాదిస్తున్నారనడము ఎలాంటి సందేహము లేదని మేదావులు అంటున్నారు.నేటి రాజకీయల నాయకలు నీ హయాంలో ఇంత తిన్నావు, కాదు నీహయంలో ఇంత దోచుకున్నావని అరోపనలు,ప్రతి అరోపనలు చేసుకుంటున్నారు. వాటిని ప్రజలు చూస్తున్నారనే ఆలోచన ఏమాత్రము వారికి ఉండటము లేదని అంటున్నారు. వారు కుమ్మరించిన దానిని 5సంవత్సరాల్లో నూరంతలు కూడకట్టుతున్నారు. అది కాకా మీరు ఇంత కాదు మీరింతా అంటు అరోపనలు విమర్శలు గుప్పించుకుంటున్నారు. కాని వారిది ఏమి పోదు వీరిది ఏమి పోదు నష్టమపోతున్నదిప్రజలే ఎలా అంటారా ఉచితాల పేరుతో అప్పలు తెచ్చి వాటిని ట్యాక్సీల రూపములో ప్రజలపై నెట్టుతున్నారు. అలాగే నష్టం జరిగేది ప్రభుత్వ అస్తులకే అలాంటి సంఘటన నేడు నంద్యాల మార్కెట్ యార్డు చేస్తు రాజకీయ నడస్తున్నది. ఏమంటే నంద్యాల పట్టణంలోకోట్లు విలువ చేసే మార్కెట్ యార్డు టెక్కెలో అంటే నంద్యాల నడిబొడ్డున ఉంది. ఈ యార్డులో లక్షలవిలువ చేసే రూములు, గోడౌన్‌లు ఉన్నాయి వాటిని ప్రభుత్వం నిబందనుల ప్రకారము బాడుగటకు ఇచ్చి దానిని యార్డు ఖాతాలో జమ చేయాలి.దీనిని అసరాగా చేసుకుని గత ఉమ్మడి ఏపి ప్రభుత్వంలో నిన్నటి వైసిపి ప్రభుత్వం హయాంలో మార్కెట్ యార్డులో లక్షలు విలువ చేసే 20రూములు అది కూడా రోడ్డుకు ఎదురుగా తక్కువ బాడుగకు లీజుకు తీసుకున్నారని వైసిపి పార్టి అ పార్టి నాయకులపై తెలుగు దేశం ప్రభుత్వం అదికారములోకి వచ్చినప్పటి నుండి దుమ్మెత్తి పోస్తున్నారు.వాటిని అక్రమించుకోవాలని నేటి అదికార పార్టి నాయకులు శతవిదాలు యత్నించారు. కాని నింబందనల ప్రకారము ఉండటముతో ఏమి చెయ్యలేక పోయారు. మరోవాదన ఉంది. తెలుగు దేశం నాయకులు తాకిడికి వైసిపి నాయకులు కోర్టు నుండ అర్డర్ తెచ్చినట్లు సమాచారము.ఈరూములు విషయంలో ఒక అదికారిని కూడా ఇబ్బందులకు గురి చేశారనే అరోపనలున్నాయి. అయితే వైసిపి నాయకులది ఇలా ఉండగా ఇటీవల తెలుగు దేశం నాయకుల జిల్లా కేంద్రమైన నంద్యాలలో

పార్టికార్యాయలం నిర్మించాలనే ఆలోచన వచ్చింది. అదే తరువాయి వెంటనే వారి దృష్టి నంద్యాలకు నిదిలాంటి మార్కెట్ యార్డుపైనే వారి చూపుపడింది. దీనితో అదికార పార్టి కావడముతో ఏమి చేసిన చెల్లుతుంది .అందులో బాగంగా యార్డు పరిదిలో ఉన్న 2 ఎకరాల భూమిని తెలుగు దేశం పార్టి ఆఫీసు నిర్మాణమునకు లీజు ఖరారు చేశారుఅది కూడా అతితక్కువ లీజు ఎకరాకి ఏడాదికి రూ 1000 మాత్రమే రెండు ఎకరాలకు సంవత్సరానికి రూ 2000 బాడుగా నిర్ణయించి ఏకంగా 33 ఏళ్లకులీజుకుఖరారు అయినట్లు మాజీ యంయల్ఏ శిల్పారవి లీజు కాగితాలు విలేకర్లకు చూపించారు. అంటేవారు 20రూములు తక్కువ లీజుకు,తీసుకుంటే వీరు అతి తక్కువ లీసుకు ఏకంగా 2 ఎకరాలు కొట్టేశారని ప్రజలు నుండి గుస గుసలు వినిపిస్తోన్నాయి. అంటే రెండుపార్టిలకు చెందిన వారు దొందుదొందే అనే రీతిలో ఇక్కడ రాజకీయలు నడుస్తున్నాయని చెప్పక తప్పదు.

కామాందుడు బిఆర్ నాయుడుని తొలగించాలి

నంద్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్తప్రతినిధి
పవిత్రమైన తిరుపతి దేవస్థానము చైర్మన్ పదవిలో ఉండి అక్కడున్న అథితిది గృహములో కామ కార్యాకాలపాలు చేస్తున్న కామాందుడు బిఆర్.నాయకుడు వెంటనే పదవి నుండి తప్పించాలని ఎమ్మెల్సీ ఇస్సాకుబాష డిమాండు చేశారు. రాష్ట్ర వైసిపి పార్టి ఇచ్చిన పిలుపుతో నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో బిఆర్ నాయుడును పదవి నుండి తప్పించాలని డిమాండు చేస్తు ర్యాలీ. దర్నాలు, దేవాలయాల్లో పూజలు చేశారు. అందులో బాగంగా నంద్యాలలోని నడిగడ్డప్రాంతలో వెలిన వెంకటేశ్వర దేవస్థాన అవరణములో వైసిపి నేతలు నిరసన చేపట్టారు. ఎమ్మెల్సీ ఇస్సాకు బాష నేతృత్వములో దర్నా ర్యాలీ చేపట్టారు. ఈసందర్భముగా దేవాలయాల్లోప్రత్యేక పూజలు చేశారు అనంతరము వెంకాలను కొట్టారు. అనంతరము ఎమ్మెల్సీ ఇస్సాకుబాష మాట్లాడుతూ శ్రీవారి పవిత్రతను కాపడాలవలసిన పదవిలో ఉండి బూతురోత కార్యక్రమాలకు పాల్పడటము సిగ్గుచేటన్నారు. పవిత్ర పదవికి కళంకము తెచ్చిన బిఆర్ నాయుడును వెంటనే పదవి నుండి తప్పించాలన్నారు. తప్పు చేసిన బిఆర్ నాయుడును వెనుకేసుకుని వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీరును నేతలు తీవ్రంగా ఖండించారు.చంద్రబాబునాయుడు వూఖరిపై ఇస్సాకుబాష ద్వజమెత్తారు బిఆర్‌నాయుడు అకృత్యాలను ప్రశ్నిస్తున్న వారిపై కక్షపూరితముగా దాడలు చేస్తూ కేసులు నమోదు చేయడము చాలా సిగ్గు చేటన్నారు. తప్పు చేసినవారు చైర్మన్ పదవిలో ఊరేగుతంటే నిజాలు మాట్లాడే వారు జైల్లో ఉండటము ప్రజాస్వామ్యమా? అని ప్రభుత్వాని సూటిగా ప్రశ్నించారు. కామందుడిని కాపాడుతున్న చంద్రబాబువ్యవహారాన్ని ప్రజలు గమనిస్తున్నారని టిటిడి బోర్డు చైర్మన్ పదవికే బిఆర్ నాయుడు కళలంకమని వెంటనే తొలగించి తిరుపతి దేవుడి పవిత్రతను కాపాడాని డిమాండు చేశారు ఈనిరసనలో మాజీ చైర్మన్ మాబుస్సీసా రాష్ట్ర మహిళా విబాగాం సెక్రటరీ వశికళరెడ్డి నంద్యాల జిల్లాప్రదాన కార్యదర్శిసోమశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వార్డు సభ్యుల సేవలకు ఘన సన్మానం

– కేక్ కట్ చేసి అభినందించిన కాటసాని రామిరెడ్డి
బనగానపల్లె, ఏప్రిల్ 4
తర్వాతవార్త:
బనగానపల్లె పట్టణ గ్రామ పంచాయతీకి చెందిన వార్డు సభ్యులు ఐదేళ్ల పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి కలిసి వార్డు సభ్యులతో కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

ప్రజలకు సేవ చేయడం ఒక గొప్ప బాధ్యత అని, ఐదేళ్ల పాటు ప్రజలకు సేవలందించిన వార్డు సభ్యులు అభినందనీయులని వారు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వార్డు సభ్యులు చూపిన కృషి ప్రశంసనీయమని, భవిష్యత్తులో కూడా ప్రజలకు అంకితభావంతో సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ ఫైజ్, కుమ్మరి సురేష్, గౌండా నాగరాజు, రామసుబ్బారెడ్డి, దస్తగిరి, రహిమాన్, ప్రసాద్ తదితర వార్డు సభ్యులు పాల్గొన్నారు. అలాగే యాగంటి పల్లె బండి బ్రహ్మానందరెడ్డి యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి సూర కిషోర్ కుమార్, గులాంనబీ పేట రఘునాథ రెడ్డి, మెకానిక్ అబెద్, కార్పెంటర్ ఖాదర్ బాషా, చాంద్ బాషా, శశి, సుబ్బారాయుడు తదితర వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

మంత్రి నారా లోకేష్‌ను కలిసిన టీడీపీ ఇన్‌చార్జి

మంత్రాలయం, ఏప్రిల్ 04, ప్రభాతవార్త;
కర్ణాటక రాష్ట్రం సింధనూరులో శనివారం జరిగిన సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవం మరియు ఎన్టీఆర్ గారి కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాలకు ఆంధ్రప్రదేశ్ విద్య మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్‌సేథ్ పాల్గొన్నారు. మంత్రాలయం నుంచి మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి పాల్గొని మంత్రి నారా లోకేష్‌ను సన్మానించారు. మంత్రాలయం నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై వివరించారు. మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

తనపై ఆరోపణలు అసత్యమని బీసీ ఇందిరా రెడ్డి ఖండన

బనగానపల్లె, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:
పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరా రెడ్డి తనపై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ఇటీవల నిర్వహించిన ప్రెస్ మీట్‌లో చేసిన ఆరోపణలు ఆధారరహితమని తెలిపారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కమలాపురంలో భూమిపూజ కార్యక్రమానికి వెళ్లిన సందర్భంగా చేసిన రాజకీయ వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా వ్యక్తిగత విమర్శలు చేయడం తగదని ఆమె అన్నారు. తనపై అక్రమ వసూళ్లు, పిడిఎస్ బియ్యం దుర్వినియోగం వంటి ఆరోపణలు చేయడం ద్వారా గౌరవాన్ని దెబ్బతీశారని పేర్కొన్నారు. ఎవరైనా తనపై ఆరోపణలు చేస్తే ఆధారాలతో ముందుకు రావాలని, ప్రజల ముందే నిరూపించాలని సవాలు విసిరారు. కరోనా కాలం నుంచి పేదలకు సహాయం, గర్భిణీ స్త్రీలకు భోజన వసతి, పర్యావరణ కార్యక్రమాలు, పేద బాలికల వివాహాలకు సహాయం చేస్తున్నట్లు తెలిపారు. తనపై చేసిన ఆరోపణలను ఉపసంహరించుకుని ప్రజల ముందే క్షమాపణలు చెప్పాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రామళ్లకోటలో బండలాగుడు పోటీలు

వెల్దుర్తి,ఏప్రిల్ 4, ప్రభాతవార్త :
మండల పరిధిలోని రామళ్లకోట గ్రామంలో వెలసిన వనం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా శనివారం బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను గ్రామ పెద్దలు మాధవస్వామి రామకృష్ణ ఆచారి రామస్వామి, ఆలయ కమిటీ చైర్మన్ చింతకాయల రమణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ బండలాగుడు పోటీలకు జిల్లా టిడిపి నాయకులు సుబ్బరాయుడు, మండల టిడిపి అధ్యక్షులు బలరాం గౌడ్, వెల్దుర్తి సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్ గౌడ్ లు హాజరై పూజా కార్యక్రమాల అనంతరం బండ పైకి ఎక్కి చెర్నాకోలా తిప్పుతూ ప్రారంభించారు. ఈ పోటీలలో న్యూకేటగిరి విభాగం విజేతలు ఇలా ఉన్నారు. మొదటి బహుమతి రూ. 50 వేలు ఆక్షరరెడ్డి రాయవరం నాగర్ కర్నూల్ జిల్లా,రెండవ బహుమతి రూ. 40వేలు ఆక్షరరెడ్డి రాయవరం నాగర్ కర్నూల్ జిల్లా,మూడవ బహుమతి రూ. 30 వేలు డాక్టర్ గురునాథ్ కొత్తకోట నంద్యాల జిల్లా, నాలుగో బహుమతి రూ. 20 వేలు దుబ్బున్న కొత్తపల్లె కర్నూల్ జిల్లా, అయిదవ బహుమతి రూ. 10 వేలు దుబ్బున్న కొత్తపల్లెనివాస్ రెడ్డి కృష్ణపురం కర్నూల్ జిల్లా వృషభాలు గెలుచుకున్నాయి. వీరికి గ్రామ పెద్దలు ఆలయ కమిటీ చైర్మన్, దాతలతో కలిసి విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో యాంకర్లు నరసింహ రెడ్డి,శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు